సూర్య

చిత్తూరు | తిరుపతి

బుధవారం | 06 మార్చి 2024 | పేజీలు 9


# ఈ పల్లెకు ఏమైంది

**గ్రామాల్లో కనబడని పచ్చదనం... నాగలి పట్టి దుక్కులు దున్నే నాథుడు లేడు**

**కుల వృత్తుల వారు దూరమయ్యారు... పల్లెలు వదిలి పట్టణాలకు వలసలు**

**పనిముట్లు పోయి యంత్రాలు వచ్చే... అంతా కలుషితమే**

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్**

పల్లెటూరు అనగానే చుట్టుపక్కల పచ్చని పొలాలు, పిల్ల కాలువలు, పెద్ద కాలువలు, కాలువ గట్లు, కొబ్బరి తోటలు, అరటి తోటలు, మామిడి తోటలు, చల్లటి పైరగాలి, పెద్ద పెద్ద పెంకుటిల్లు ఇలా బాపు గారి బొమ్మల ఉంటాయి. సహజత్వానికి దగ్గరగా ఉంటాయి. మనుషుల మధ్య బంధాలు, అనుబంధాలు పెనవేసుకుని పోయేది పల్లెటూర్లోనే. సహాయం అనగానే ప్రతి ఒక్కరూ ముందు వరసలో ఉండేవారు. జనంతో పల్లెటూర్లు నిండుగా ఉండేవి. చేతిలో చర్లకోలు పట్టుకొని నాగలికి రెండు ఎద్దులు కట్టుకుని వాటిని అది లిస్తూ ,బురద తొక్కుకుంటూ పొలం దున్నుతూ, చేతులు బొప్పలెక్కినా లెక్కచేయకుండా కర్తవ్యం నిర్వహణలో నిమగ్నమయ్యే ఉండేవారు. పొలంలో బంగారు పండించడానికి కృషి చేసే అడ్డా మన పల్లెటూరు. పల్లె పదాలు పాడుకుంటూ చిన్ని చిన్ని చేతులతో వరి నాట్లు నాటే ఆడపడుచుల గేయాలతో పొలం పులకరించిపోయేది. వైరుఎదిగి, పూత పూసి, గింజలు కాశి, గింజల బరువుకు నేలకొరిగిన పైరు పై వాలిన గువ్వలను చూస్తుంటే మనసు పులకరించిపోయేది. పండిన పైరు తల్లిని కోత కోసి జోడెడ్లతో నూర్పించి ,ధూళి వేరు చేసి బంగారు రాశులు ఇంటికి చేర్చే రైతన్నల సంతోషం ఇంతింత కాదు. అన్ని మతాలవారు పల్లెల్లో స్నేహభావంతో కలిసిమెలిసి ఉండేవారు. ఇటువంటి పల్లెకు ఏమొచ్చిందో తెలియదు కానీ పల్లెల రూపురేఖలు మారిపోయాయి. పట్టణ వాసన కు లోనే జోడెద్దులను అమ్మేసి, నాగలిని పశువుల కొట్టంలోకి చేర్చేశాడు. చేసే పని లేక అయిన కాడికి అమ్మేసి తట్ట బుట్ట సర్దుకుని పట్టణం వైపు పరుగులు తీశారు

మిగతా 2లో



టీటీడీ చైర్మెన్లలో

# భూమన కరుణాకర రెడ్డిది ప్రత్యేక ముద్ర

**(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)**

తిరుమల తిరుపతి దేవస్థానములకి ఇప్పటి వరకు ఎంతోమంది చైర్మెన్లు వచ్చారు గాని, వాళ్ళల్లో ప్రత్యేక ముద్ర వేసిన చైర్మెన్ గా భూమన కరుణాకర రెడ్డి నిలిచారని విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి అన్నారు. తిరుపతి పద్మావతి పురంలోని భూమన కరుణాకర రెడ్డి నివాసం వద్ద మంగళవారం జరిగిన సుబ్రమణ్యం స్వామి యాగంలో పాల్గొన్న విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి మాట్లాడుతూ ఈ రోజు మన భూమన కరుణాకర రెడ్డి ఇంటికి రావడం మాకు చాలా ఆనందంగా ఉందని, కరుణాకర రెడ్డి అంటే మాకు చాలా అభిమానమని, తిరుమల తిరుపతి దేవస్థానానికి ఎంతో మంది చైర్మన్లు వచ్చారు గానీ, వాళ్లలో ప్రత్యేక ముద్ర వేసిన చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి ఒక్కరే అని తెలియజేసారు.

మిగతా 2లో

శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి



ముున్సిపల్ డ్రైనేజీ కాలువ

# కబ్జా...!

2లో..



# నిబంధనల మేరకే ఎన్నికల నిర్వహణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పారదర్శంగా నిర్వహించేందుకు క్లెయిమ్స్, అబ్జెక్షన్లు అంశాలను ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు తిరుపతి నియోజకవర్గ పరిధిలో చర్యలు తీసుకుంటామని ఓటర్ నమోదు అధికారి, తిరుపతి కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ తెలిపారు. సార్వత్రిక ఎన్నికల సన్నద్ధతపై తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 267 పోలింగ్ బూతులు వుండగా, అందులో 1500 ఓటర్లు దాటిన పోలింగ్ బూతులు 4 వున్నాయని, కావున వాటికి సమీపం లోనే మరో 4 సహాయ బూతులు ఏర్పాటుకు ఎన్నికల కమిషన్ కు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.

2లో..



## తిరుపతి ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణ కాంత్ పటేల్

**స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే మొదటి ప్రాధాన్యత**

**తిరుపతి పుణ్యక్షేత్రంలో భక్తుల భద్రతే ప్రధాన లక్ష్యం**

**ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ చట్ట ప్రకారం విధులు నిర్వహించాలి**

**జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ వెల్లడి**



**తిరుపతి ప్రతినిధి, మేజర్ న్యూస్**

తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయం జిల్లా నూతన ఎస్పీగా కృష్ణ కాంత్ పటేల్ బాధ్యతలు స్వీకరించారు. 2018 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన ఈయన గతంలో రంపచోడవరం ఏఎస్పీగా, కర్నూలు జిల్లా ఎస్ఈబి అదనపు ఎస్పీగా, విజయవాడ కమిషనరేట్ లో శాంతి భద్రతల డిసిపిగా విధులు నిర్వర్తించారు.

5లో..








## నిస్వార్థ నాయకుడు నా తండ్రి పులివర్తి నాని

**అవకాశం ఇస్తే అభివృద్ధికి అర్థం చెపుతారు...టీడీపీ యువనేత పులివర్తి వినీల్**

చంద్రగిరి, మేజర్ న్యూస్...యువతకు మంచి భవిష్యత్తు, భరోసా కావాలంటే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలవాలని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ అన్నారు. మంగళవారం మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి మండలం, పనపాకం పంచాయితీలోని పాకాలవారిపల్లి, కోనంగివారిపల్లి, రమణప్పగారి పల్లి, పనపాకంపేట, గడ్డంవారిపల్లి, అరిగిలవారిపల్లెల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు ఆధ్వర్యంలో జనసేన, టీడీపీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.

మిగతా 2లో

## ముంగిలిపట్టులో ఘనంగా మాతమ్మ తిరునాళ్ళు

### ప్రత్యేక పూజలు చేసిన పులివర్తి నాని

**చంద్రగిరి, మేజర్ న్యూస్..** చంద్రగిరి మండలం, ముంగిలిపట్టు గ్రామంలో జరుగుతున్న మాతమ్మ తిరునాళ్ళు లో తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు మేళతాళాలు, మంగళవాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం పులివర్తి నాని మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులుతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో టీటీడీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## టీటీడీ చైర్మెన్లలో భూమన కరుణాకర రెడ్డిది ప్రత్యేక ముద్ర



మా స్వలాభం కోసం ఇలా చెప్పడంలేదని, తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామి పాదాల సాక్షిగా, నిజాయితీగా మేము చెబుతున్నామని, ఒకప్పుడు దళిత వాడలు, గిరిజన వాడల్లో మత మార్పిడులు జరిగే రోజుల్లో, మత మార్పిడులకు వ్యతిరేకంగా భారతదేశంలోనే ఓ సరి కొత్త పంథా తీసుకొచ్చింది భూమన కరుణాకర రెడ్డి ఒక్కరేనని, చాలా పెద్ద పీఠాలు అని చెప్పుకున్న వాళ్లు కూడా కులాల అభిమానంతో అది కుదరదని చెప్పినా, అది కుదరదంటూ దళిత వాడలలో గుండె బలంతో దళిత గోవిందం, కల్యాణమస్తు వంటి కార్యక్రమాలను కరుణాకర రెడ్డి నిర్వహించారని గుర్తు చేసారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వేదపాఠశాలను యూనివర్సిటీగా మార్చారని, గిరిజన ప్రాంతాలలో భజన మండళ్లు ఏర్పాటు చేసి మతమార్పిడులను అడ్డుకున్నారని, అత్యున్నత హైందవ జాతికి రెండు రాష్ట్రాల్లో ఎన్నో సేవలు అందించిన కరుణాకర రెడ్డి అంటే మాకు చాలా అత్యంత ప్రాణమన్నారు. రెండు రాష్ట్రాలు కలిసి ఉన్నప్పుడు తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వైభవాన్ని చాలా అద్భుతంగా నడిపించింది కరుణాకర రెడ్డే అని, అన్నమయ్య విగ్రహాన్ని గొప్పగా ప్రతిష్టాపన చేసి అన్నమయ్య గొప్పతనాన్ని వెలికి తీయడం, తరిగొండ వెంగమాంబ ఉత్సవాలు కొత్తగా నిర్వహించడం జరిగిందని, వెంకటేశ్వర స్వామి అద్భుత జ్యోతి అనేది కరుణాకర రెడ్డి హృదయంలో ఉంది కనుకే, ఎంతో కష్టమైనా కరుణాకర రెడ్డిని చూసేందుకు ఇంత దూరం రాగలిగాం అని అన్నారు. షణ్ముఖ యాగం జరిపిస్తూ, పూర్ణాహుతికి మమ్మల్ని పిలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. టీటీడీ ఇవో ధర్మారెడ్డి గురించి మాట్లాడుతూ ఎంతో నిబద్ధతతో, ఎంతో అద్భుతమైన పరిపాలన అందిస్తున్నారని, ధర్మారెడ్డి తనకు వ్యతిరేకంగా వస్తున్న పిచ్చి పిచ్చి రాతలను పట్టించు కోకుండా, ఆధ్యాత్మిక జీవనం సాగిస్తున్నారని, ధార్మికమైన శక్తిని పుంజుకొని ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు నడిపిస్తున్నారని, టీటీడీలో జరిగే కార్యక్రమాల్లో చైర్మెన్ కు అప్పుడూ, ఇప్పుడూ ఈఓ ధర్మారెడ్డి చేదోడు వాదోడుగా వుంటున్నారని విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి వారు అన్నారు. ఈ పూర్ణాహుతి కార్యక్రమంలో టీటీడీ చైర్మెన్, తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి దంపతులు, వారి కుమారుడు తిరుపతి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి దంపతులు, వారి కుటుంబసభ్యులు, టీటీడీ ఇవో ధర్మారెడ్డి, శ్వేతా డైరెక్టర్ భూమన సుబ్రమణ్యం రెడ్డి పాల్గొన్నారు.

మొదటిపేజీతరువాయి....

### కమిషన్ నిబంధనలు మేరకే ఎన్నికలు నిర్వహణ

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పారదర్శంగా నిర్వహించేందుకు క్లెయిమ్స్, అబ్జెక్షన్లు అంశాలను ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు తిరుపతి నియోజకవర్గ పరిధిలో చర్యలు తీసుకుంటామని ఓటర్ నమోదు అధికారి, కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ తెలిపారు. సార్వత్రిక ఎన్నికల సన్నద్ధతపై తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 267 పోలింగ్ బూతులు వుండగా, అందులో 1500 ఓటర్లు దాటిన పోలింగ్ బూతులు 4 వున్నాయని, కావున వాటికి సమీపంలోనే మరో 4 సహాయ బూతులు ఏర్పాటుకు ఎన్నికల కమిషన్ కు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఓటర్ నమోదు అదనపు అధికారులు అర్బన్ తహసిల్దార్ వెంకట సూర్యనారాయణ రెడ్డి, కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డిప్యూటీ తహసీల్దార్ అశోక్ రెడ్డి, ఎఈఆర్వోలు, ఎన్నికల సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఈ పల్లెకు ఏమైంది ?

. గుప్పెడు మట్టి పిసికితే డొక్కనిండా అన్నం పెట్టే భూమాతను వదిలేసి అన్నమో రామచంద్ర అంటూ బ్రతుకులను పట్టణంలో వెళ్లదీస్తున్నారు. మానవ శక్తి నిర్వీర్యమైపోయింది. యంత్ర రాజ్యం రాజ్యమేలుతోంది. పట్టెడ అన్నం పెట్టే పంట పొలాల్లో రెండంతస్తుల భవనాలు వెలసాయి. గాదెలు నిండా ధాన్యంతో కలకలలాడే ఇల్లు ప్రస్తుతం కంపెనీల బియ్యంతో దర్శనమిస్తున్నాయి. గాదలన్నీ అలంకారప్రాయంగా మిగిలిపోయాయి. పట్టణ వాతావరణానికి బానిసైన ప్రజలు పల్లెలపై మమకారాన్ని వదులుకున్నారు. దట్టమైన కాలుష్యంతో నిండిన పట్టణాలలో రోజుకొక రోగంతో కాలం వెల్లదిస్తున్నారు.

## మున్సిపల్ డ్రైనేజీ కాలువ కబ్జా...!

- మున్సిపల్ కమిషనర్ ఉదార స్వభావం
- 60 అడుగుల తుడా మాస్టర్ ప్లాన్ అప్రూవల్ రోడ్డు ,ఏకంగా డ్రైనేజీ కాలువల పైనే అక్రమ ఇంటి నిర్మాణం
- ఆ అక్రమ నిర్మాణాలను తొలగించమని గత కమిషనర్ ఆదేశాలు జారీ చేసిన పట్టించుకోని వైనం
- నిద్రమత్తులో మున్సిపల్ అధికారులు , ఇంజనీరింగ్ సంబంధిత అధికారులు
- ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ స్పందించి అక్రమ ఇంటి నిర్మాణాన్ని తొలగించాలని బాధిత స్థానిక ప్రజల విజ్ఞప్తి
- ఆ దిశగా మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులు స్పందిస్తారని ఆశిద్దాం



**తిరుపతి రెవిన్యూ మేజర్ న్యూస్ :** వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏపీ సీఎం గా బాధ్య తలుచేపట్టిన తర్వాత ఆంధ్రప్రదేశ్ అన్ని రం గాల్లో రాకెట్ వేగంతో అభివృద్ధి పథంలోకి ముందుకు దూసుకునివెళ్తుంది. అదే స్థా యిలో తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణా కర్ రెడ్డి డిప్యూటీ మేయర్ తిరుపతి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి దినదినాభివృద్ధి చెం దుతూ తిరుపతి ఓ మహానగరంగా రూపు దిద్దుకుంటుంది. దీంతో తిరుపతి నగర ంలో భూముల విలువలు ఐదు రెట్లు పెరి గిందని చెప్పక తప్పదు. ఈ నేపథ్యంలో మున్సిప ల్ ,తుడా కు సంబంధించిన భూ ములు కొంచెం కొంచెం కబ్జా రాయుల్లా చేతుల్లోకివెళ్ళి కబ్జాకు గురవుతున్నాయి. కళ్ళముందురే మున్సిపల్ , తుడా భూములు కబ్జాకు గురి అవుతున్న పట్టి ంచుకునే నాధుడే కరువయ్యారు. ఒకవేళ తెలిసినా చూసి చూడనట్లు వ్యవహరి ంచడం పై పలు అనుమానాలకు తావిస్తోంది. అసలు ఎందుకు ఆ విధంగా అధికా రులుసంబంధిత అధికారులు వ్యవహ రిస్తున్నారో అర్థం కావడం లేదని నగర ప్రజల బాధితుల మంచి నిత్యం పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నా ఇటు మునిసిపల్ అటు తు డ అధికారులు రెవెన్యూ అధికారులు స్పందించడం లేదు అనేది ఓ వాదన. దీంతో కబ్జారాయులు యదేచుగా ము న్సిపల్ తు డ ప్రభుత్వ భూములను దర్జా గా కబ్జా చేస్తూ లక్షలు కోట్లాది రూపాయలు సంపా దించుకుంటూ విలాసవం తమైన జీవితాలను గడుపుతున్నారు. పేదవాడు మాత్రం పేదవాడుగా నే మిగిలిపోతున్నాడు. ఈ నేపథ్యంలో బాధిత, స్థానిక ప్రజల సమాచారం మేరకు వివరాల్లోకి వెళితే... ఇస్కాన్ మందిరానికి కంచి మఠానికి కూత వేటు దూరం లోస్థానిక హౌసింగ్ బోర్డ్ (ఎన్జీవోస్)కాలనీ 40 వార్డులో మున్సిపల్ డ్రైనేజి కాలువపై కబ్జారాయుళ్లు అక్రమ ఇంటి నిర్మాణాలు చేపట్టి మున్సిపల్ డ్రైనేజీ కాలువను సైతం పూడ్చి కబ్జా చేశారు. అంతేకాకుండా 60 అడుగుల మాస్టర్ ప్లాన్ తుడా అప్రూవల్ రోడ్లుకు అడ్డంగా అక్రమఇంటి నిర్మాణాలు చేపట్టి అ రోడ్డును సైతం కబ్జారాయుళ్లుఆక్రమించడంపై బాధిత స్థానిక ప్రజలు నానా ఇబ్బందులకు గురి కావడంతో పాటు వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా రు. వర్షాకాలంలో వర్షం నీరు మరో పక్క డ్రైనేజీ నీరు డ్రైనేజీ కాలువ ద్వారా సరిగా పోకా డ్రైనేజీ నీరంతా రోడ్లపైకి ప్రవహిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో డ్రైనేజీ కాలువపై రోడ్డు కు అడ్డంగా అక్రమ ఇంటి నిర్మాణాలు చేపట్టడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. అక్రమ ఇంటి నిర్మాణాలపై మున్సిపల్ కమిషనర్ కు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకునే నాధుడే కరువయ్యారని బాధిత స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఒక అంకణం ప్రభుత్వ మున్సిపల్ తుడా భూములను ఎవరైనా కబ్జా చేయాలంటే కబ్జారాయుళ్లు సాహసించాల్సిందే. నేడు సులభతరంగా మున్సిపల్ తు డ స్థలాలను చివరికి డ్రైనేజీ కాలువలను కూడా కబ్జారాయుళ్లు యదేచ్చగా కబ్జా చేస్తున్నారంటే సంబంధిత అధికారులు సిబ్బంది ఏ విధంగా పనిచేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలో మొదటగా ఆ డ్రైనేజీ కాలువపై కబ్జారాయుళ్లు చిన్న బీడీ సిగరెట్ చిల్లర బంకుతో ప్రారంభించి ఆపై పిల్లర్స్ వేశారు. అటుపిమ్మట రేకుల షెడ్డు వేశారు. రోజులు మారేకొద్దికి కబ్జారాయుళ్లు రేకుల షెడ్డు ను తొలగించి రాత్రికి రాత్రి మౌల్డింగ్ వేశారు. మొదటినుంచి డ్రైనేజీ కాలువ ను ఆక్రమించడమే కాకుండా 60 అడుగుల తు డ అప్రూవల్ మాస్టర్ ప్లాన్ రోడ్డును సైతం ఆక్రమించుకుని ఇంటి నిర్మాణాలు చేయడంపై బాధితస్థానిక ప్రజలు నాటి నేటి మున్సిపల్ కమిషనర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు సిబ్బందికి ఫిర్యాదులు చేశారు. అయినా ఆ ఫిర్యాదులపై స్పందించే వారే కరువయ్యారు. అంతేకాకుండా ఆ మున్సిపల్ అధికారులే ఆ అక్రమ డ్రైనేజీ కాలువ 60 అడుగుల తుడ మాస్టర్ ప్లాన్ అప్రూవల్ రోడుపై కబ్జారాయుళ్లు కట్టిన అక్రమఇంటి నిర్మాణానికి కరెంట్ బిల్లు ఇంటి నీటి పన్ను ఇంటి నంబరు తదితర పన్ను రసీదులు ఇవ్వడం పై వారు ప్రశ్నిస్తున్నారు. దీనిపై గత కమిషనర్ కు బాధిత స్థానిక ప్రజలు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు పై స్పందించిన గత కమిషనర్ అక్రమ ఇంటి నిర్మాణాన్ని వెంటనే జెసిబి సాయంతో తొలగించాలని సంబంధిత మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. కానీ ఇంతవరకు అక్రమ ఇంటి నిర్మాణాన్ని సంబంధిత అధికారులు తొలగించకపోవడం పై బాధిత స్థానిక ప్రజలకు పలు అనుమానాలు కలగడంతోపాటు అధికారుల పైఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ స్పందించి మున్సిపల్ డ్రైనేజీ కాలువ 60 అడుగుల తు డ అప్రూవల్ మాస్టర్ ప్లాన్ రోడ్డుపై కబ్జారాయుళ్లు కట్టిన అక్రమ ఇంటి నిర్మాణాలను తొలగించి డ్రైనేజీ నీరు కాలువలో వర్షపు నీరు డ్రైనేజీ నీరు శుభ్రంగా పోయే విధంగా చూడాలని అంతేకాకుండా 60 అడుగుల తుడా అప్రూవల్ మాస్టర్ ప్లాన్ రోడ్డుకు అడ్డంగా లేకుండా అక్రమ ఇంటి నిర్మాణాలను తొలగించాలని బాధిత స్థా నిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ సంబంధిత ఇంజనీ రింగ్ అధికారులు ఏ విధంగా స్పంది స్తా రో వేచి చూద్దాం. అయితే బాధిత స్థాని క ప్రజలు కబ్జారాయుళ్ల మధ్యస్తం కాస్త ఎమ్మెల్యే ఇంటి వద్దకు చేరినట్లు సమా చారం. అయితే ఎమ్మెల్యే ప్రస్తుత తిరుపతి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డిప్యూటీ మేయర్ అక్రమ ఇంటి నిర్మాణం పై స్పందిస్తూ మున్సిపల్ తు డ ప్రభుత్వ భూములను ఎవరైనా కబ్జా చేస్తే ఊరుకునేది లేదని చట్టం తన పని తాను చేసుకొని పోతుం దని వారు చెప్పడం కొస మెరుపు.

ప్రజల ఆకాంక్ష మేరకు

## నగరి టికెట్టు కేటాయించండి

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ..

నగరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే టికెట్టు 5 మండలాల నాయకులు, కార్యకర్తలు అభీష్టం మేరికే గెలిచే వారికి సీటు కేటాయించాలని వడమాలపేట జడ్పిటిసి సభ్యులు మురళీధర్ రెడ్డి వైసిపి అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగరి నియోజకవర్గ పరిధిలోని విజయపురం, పుత్తూరు, నింద్ర, వడమాల పేట, నగరి మండలాలకు చెందిన వైసిపి ముఖ్య మురళీధర్ రెడ్డి, రెడ్డివారి భాస్కర్ రెడ్డి, ఎలుమలై, రవిశేఖర్ రాజుమాట్లాడారు. నగరి నియోజకవర్గంలో ప్రస్తుత మంత్రి రోజాను గెలిపించడానికి తమ ఆస్తులను అమ్ముకొని కష్టపడ్డామని, మమ్మలని ఐదుగురు అన్నదమ్ములు అని ప్రతి సభల్లో ఉదరకొట్టిరు. ఇప్పుడు రోజా మా ఐదు మండలాలకు సంబంధించిన ఐదుగురిని ఇబ్బందులకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 2004 నుండి 2009 వరకు టిడిపి పార్టీలో ఉన్న రోజా అప్పటి కాంగ్రెస్ దెబ్బకు ఓటమిపాలైందని, అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిని కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరిందన్నారు. వరుసగా ఓటమిపాలైన రోజాకు బాసటగా నిలిచామని, ఐరన్ లెగ్ గా పేరు పొందిన రోజాను గోల్డెన్ లెగ్ గా మార్చి ఎమ్మెల్యే, మంత్రిగా చేసామన్నారు.

మంత్రి రోజా భర్త నిజం తెలుసుకొని వాస్తవాలు మాట్లాడాలని సూచించారు.ఆనాడు ఎన్నికల్లో రోజా గెలిచేందుకు పార్టీ కోసం కృషి చేయలేదని సెల్వమణిని ప్రశ్నించారు. కానీ ఆనాడు 5 మంది అన్నదమ్ములు నాకు ఉన్నారని చెప్పిన రోజా, నేడు నియోజకవర్గాన్ని తన అక్రమ అర్జనకు అడ్డగా చేసుకొని తమని పక్కకు నెట్టేసిందన్నారు. అంతా ఆదిపత్యంగా జరగాలని, తమ కష్టాన్ని కూడా మరిచిపోయి ఇష్టానుసారంగా వ్యవహరిస్తోందన్నారు.

వైసిపి పార్టీకి పనిచేస్తామే కానీ, ఇలా నగరి నియోజకవర్గాన్ని తాను దోచుకోవడానికి అడ్డాగా చేసుకున్న రోజాకు పనిచేయబోమని స్పష్టం చేశారు. ఈ క్రమంలో వైసీపీ అధిష్టానం ప్రజానాడిని గుర్తించి ఎమ్మెల్యే టికెట్టు కేటాయింపు చేస్తేనే సత్ఫలితాలు ఉంటాయని, లేకుంటే నగరి సీటు కోల్పోవలసందేనని స్పష్టం చేశారు. తాము గొంతెమ్మ కోర్కెలు కోరుతున్నామని, తమపై నిందారోపనలు మోపుతున్న మంత్రి రోజా ఓపెన్ డిబేట్ కు రావాలని సవాల్ విసిరారు. మీరంతా నాకు అండగా నిలబడకపోతే ఓడిపోతానని కన్నీళ్లు పెట్టుకున్న రోజా ఈరోజు మా చేత కన్నీళ్లు పెట్టించేలా ప్రవర్తిస్తోందన్నారు. నగిరిలో మంత్రి రోజా పట్ల ప్రజలు సానుకూలంగా లేరని, తాము కూడా ప్రజలను అనుసరించి నడుచుకుంటామని స్పష్టం చేశారు. ఈ విలేకరి సమావేశంలో వాసుదేవ రెడ్డి, మునీంద్ర, లక్ష్మీపతిరాజు, శ్రీధర్ రాజు, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అబిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ అధ్య క్షు లు కేశవరెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరం వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద పొంగలు పెట్టి నైవేద్యం సమర్పించారు రాహు కాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమి టీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొ న్నారు.

## గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలోప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరం వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద పొంగలు పెట్టి నైవేద్యం సమర్పించారు రాహు కాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కార్పొరేట్ బడులతో మీ పిల్లల జీవితలను నాశనం చేయొద్దు : ఎస్ఎఫ్ఐ



**తిరుపతి ఎడ్యుకేషన్,** మేజర్‌న్యూస్:లక్షల ఖర్చు పెట్టి విద్యార్థుల తల్లిదండ్రులు కార్పొరేట్ బడులలో చేర్చి వారి పిల్లల భవిష్యత్తు బాగుండాలని కలలు కంటారు. కానీ కార్పొరేట్ విద్య సంస్థలలో ఫీజులు మోతతో పాటు విద్యా, ఒత్తిడి, ర్యాంక్, మార్కులతో తల్లిదండ్రులను మోసం చేసి విద్యార్థులను మానసికంగా హింసిస్తున్న కార్పొరేట్ బడులతో మీ పిల్లలు జీవితాలను నాశనం చేసుకోవద్దు అని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అక్బర్, ప్రధాన కార్యదర్శి భగత్ రవి విజ్ఞప్తి చేశారు. మంగళవారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో విద్యాసంస్థల ప్రలోభాలకు గురయ్యే ఐయేసి విద్యార్థులు జీవితాలు నాశనం చేయొద్దు అంటూ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థలు ర్యాంకు, మార్కు, అంటూ ప్రచారం చేయడం తప్ప విద్యార్థుల ఎదుగుదలకు ఏమాత్రం కృషి చేయకుండా జీవిత పాఠాలను చెప్పకుండా విద్యార్థులను గురి చేస్తున్నారని ఆరోపించారు. కార్పొరేటు కళాశాలలో వివక్షతతో కూడిన విద్యా విధానం అమలవుతుందని, దీనిపై ఆర్ఐఓ స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒకే కళాశాలలో 5 రకాల తోకలుతో కూడిన కోర్స్ లు పెట్టి విచ్చలవిడిగా ఫీజుల వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఒకే కళాశాలలో అందరికీ సమానంగా విద్యా అందించాల్సిన వారు ఫీజును బట్టి విద్యార్థులకు విద్యాను అందిస్తునరాన్ని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఆగడాలు అరికట్టడంలో ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారులు మొద్దు నిద్ర నుండి బయటకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అశోక్, హరిత, ప్రసాద్, తేజ, జి ల్లా నాయకులు సుష్మిత, ఉమేష్, పాల్గొన్నారు.

### పుంగనూరు నియోజకవర్గంలో

## రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి డా. పెద్దిరెడ్డి పర్యటన

**కల్లూరు, మేజర్‌న్యూస్ :**ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రతి పేద కుటుంబానికి లబ్ది చేకూరుతున్నదని రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనుల శాఖ మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర విద్యుత్, అటవీ శాఖ మంత్రి పుంగనూరు నియోజకవర్గంలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా పుంగనూరు నియోజకవర్గం పులిచర్ల మండలం పాలెంలో రూ. 18.5 లక్షల బ్యాడ్మింటన్ కోర్టు, సదుం లో రూ. 22 లక్షలతో, బోయకొండ లో రూ. 25 లక్షలతో నూతనంగా నిర్మించిన పార్కులను, బోయకొండ వద్ద రూ. 1.89 కోట్లతో నెడ్ క్యాప్ ద్వారా ఏర్పాటు చేసిన 300 సోలార్ రూఫ్ టాప్ పవర్ ప్లాంట్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పేదరికం ను అర్హతగా నిర్ణయించి అనేక పథకాలు అందిస్తున్నారని, ఈ పథకాల ద్వారా అర్హులైన ప్రతి పేద వారి ఇంటికి లబ్ధి చేకూరుతున్నదని తెలిపారు.

కార్యక్రమం లో భాగంగా పలువురికి సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు చుడా చైర్మన్ పురుషోత్తం రెడ్డి, పికేఎం ఉడా చైర్మన్ వేంకట రెడ్డి యాదవ్, బోయకొండ ఆలయ చైర్మన్ నాగరాజ రెడ్డి, చుడా వైస్ చైర్మన్ విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే ఆరోగ్యం సాధ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:**నిరంతరం శ్రమిస్తున్న మహిళలు ఆరోగ్యం దృష్టిపై అవగాహన కలిగి ఉంటే ఆరోగ్యం సాధ్యమని మహిళా అధ్య యన కేంద్ర అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ .కే. హైమావతి తెలిపారు. మార్చి 8న అంతర్జా తీయ మహిళా దినోత్సవం పురస్కరి ంచుకొని నిర్వహిస్తున్న వారోత్స వాల్లో భాగంగా మంగళవారం శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాల యంలోని మహిళా అధ్యయన కేంద్రం విభాగం తిరుచానూరు రోడ్డులోని మహిళా ప్రాంగణంలో శిక్షణ పొందుతున్న మహిళలకు, మ హిళల పునరుత్పత్తి ఆరోగ్య సమస్యల పైన అవ గాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్. హైమావతి మాట్లాడుతూ ఈ సృష్టిలో కేవలం మ హిళలకు మాత్రమే సంతానోత్పత్తిని కలిగించే వరం ఉందని. మహిళల పునరుత్పత్తి ఆరోగ్యానికి సంబం ధించిన విషయాల పైన సరియైన అవగాహన లేక పోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలకు గురవు తున్నా రు. గర్భం ధరించక ముందు నుం డి ఆరో గ్యపు అలవా ట్లు వ్యాయామం, శారీరక పరిశుభ్రత, డాక్టర్ సలహాల మేరకు ఔష ధాల వాడకం తదితర అంశాలలో అశ్ర ద్ధ చేయ కుండా తగు జాగ్రత్తలు తీసుకు న్నట్లయితే ఆరోగ్యకరమైన భావిత రాలను అందించడానికి దోహదం చేస్తుందని వివరించారు. వివిధ రకాల క్యాన్సర్ల గురించి వివరిస్తూ వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్ యతను గురించి తెలియజేశారు. మహిళా ప్రాంగణం ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్. ఫర్జానా, సిబ్బంది మహిళా అధ్యయన కేంద్ర సిబ్బంది డాక్టర్ ఎం. ఇంద్రాణి డాక్టర్. ఎం సుచరిత మరియు మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆదర్శప్రాయంగా మెలగాలి



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్ :**విద్యార్థులు మంచి ప్రవర్తనతో ఆదర్శప్రాయంగా మెలగాలని శ్రీ లక్ష్మీనరసింహ విద్యాలయ కరస్పాండెంట్ దిలీప్ కుమార్ అన్నారు. మంగళవారం లక్ష్మీ నరసింహ 10వ తరగతి విద్యార్థి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురా వాలని కోరారు. అనంతరం సంస్థ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ప్రధానోపా ధ్యాయులు మహేశ్వరరావు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు ప దవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు, సా ంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ధన ంజయ రెడ్డి, పురుషోత్తం, రమణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కోటి తొమ్మిది లక్షల 44 వేల 200 రూపాయల నగదు స్వాధీనం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటినగరం స్థానిక బంగారమ్మ ఆలయం సమీపంలో ఉన్న పెట్రోల్ బంకు వద్ద సీఐ సత్తిబాబు, ఎస్సై వెంకటేశ్వర్లు వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా కార్లులో కోటి 9 లక్షల 44 వేల 200 రూపాయల నగదు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. పుత్తూరు కు చెందిన సుధాకర్, సుందరం తమిళనాడు ఆర్కే పేటలో తనకు చెందిన భూమి ఇతరులకు విక్రయించడానికి అగ్రిమెంట్ చేయగా మరి ఇచ్చిన నగదును కారులో తీసుకుని వస్తున్నట్లు సమాచారం. ఈ మొత్తాన్ని ఆదాయ పన్నుల శాఖ అప్పగించినట్లు తెలిసింది. నగదు స్వాధీనం స్వాధీనం చేసుకున్న తర్వాత మంత్రి ఫోన్ చేసి భూమి అమ్మకాలు సంబంధించిన నగదును ఎలా స్వాధీనం చేసుకుంటారు వారికి తిరిగి ఇవ్వాలని ఒత్తిడి వచ్చినట్లు సమాచారం.



## పాఠశాలలో ఉత్సాహంగా,ఉల్లాసంగా క్రీడలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరం మండలం డీఎం పురం పంచాయతీలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ సందర్భంగా క్రీడలు పోటీలను మంగళవారం ఎంపీటీసీ సభ్యులు ధన శేఖర్ యాదవ్, ప్రధానోపాధ్యాయులు కేశవులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేయు సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు ధన శేఖర్ యాదవ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నివసిస్తున్న విద్య తో పాటు క్రీడలపై శ్రద్ధ చూపాలని అన్నారు. బాల,బాలికలకు కబడ్డీ, వాలి బాల్, త్రో బాల్, హ్యాండ్ బాల్, డిస్కస్ త్రో, జావెలిన్ త్రో, క్రికెట్, షాట్ పుట్,పరుగు పందేలు జూనియర్ ,సీనియర్ స్థాయిలో జరుపుతున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయులు తిరుమల రాజు తెలిపారు.ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు ఎంపీటీసీ అందిస్తారని హెచ్.ఎం తెలిపారు.క్రీడల్లో బాగా రానించే విద్యార్థులు చదువులో చురుకుగా ఉంటారని ఎం.పీ. టీ. సీ ధన శేఖర్ అన్నారు.పాఠశాల కమిటీ చైర్మన్ ద్రాక్షాయని,ఉపాధ్యాయులు సరస్వతి, మాలతి, సుమతి, ఆశ, సుబ్రమణ్యం రెడ్డి, చిన్నయ్య చెట్టి, ఢిల్లీ బాబు, వెంకటరమణయ్య, రాములు, రంజిత్ కుమార్, దేశయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

**కోటి తొమ్మిది లక్షల 44 వేల 200 రూపాయల నగదు స్వాధీనం**

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్...**కార్వేటినగరం స్థానిక బంగారమ్మ ఆలయం సమీపంలో ఉన్న పెట్రోల్ బంకు వద్ద సీఐ సత్తిబాబు, ఎస్సై వెంకటేశ్వర్లు వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా కార్లులో కోటి 9 లక్షల 44 వేల 200 రూపాయల నగదు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. పుత్తూరు కు చెందిన సుధాకర్, సుందరం తమిళనాడు ఆర్కే పేటలో తనకు చెందిన భూమి ఇతరులకు విక్రయించడానికి అగ్రిమెంట్ చేయగా మరి ఇచ్చిన నగదును కారులో తీసుకుని వస్తున్నట్లు సమాచారం. ఈ మొత్తాన్ని ఆదాయ పన్నుల శాఖ అప్పగించినట్లు తెలిసింది. నగదు స్వాధీనం స్వాధీనం చేసుకున్న తర్వాత మంత్రి ఫోన్ చేసి భూమి అమ్మకాలు సంబంధించిన నగదును ఎలా స్వాధీనం చేసుకుంటారు వారికి తిరిగి ఇవ్వాలని ఒత్తిడి వచ్చినట్లు సమాచారం.

## రాష్ట్ర అభివృద్ధే జగన్మోహన్ రెడ్డి ధ్యేయం .... ఎమ్మెల్యే వెంకటేగౌడ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్ :**ఆంధ్ర రాష్ట్రాభివృద్ధి జగన్మోహన్ రెడ్డి తో సాధ్యమని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నా రు.పెద్దపంజాణి మండలంలో ఎమ్మెల్యే వెంకటేష్ గౌడ పలు ప్రారంభోత్సవాలు చేశా రు. చల మంగళం గ్రామ పంచాయతీలోని చిన్నేపల్లి గ్రామంలో రూ. 20.95 లక్షల వ్యయంతో నిర్మించిన వాటర్ ట్యాంకును,వాటర్ ట్యాం క్ను, గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ. 40 లక్షలతో నిర్మిం చిన సిసి రోడ్డు, పెద్దపంజాణి గ్రామ పంచాయతీ లోని భద్రాచలం గ్రామంలోసుమారు రూ. 20 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు, తుర్లపల్లి గ్రా మంలో రూ. 40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రూ. 21.8 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రంను, రూ. 18 లక్షలతో నిర్మించిన జగనన్న పాల వెల్లువ కేంద్రంను, కొళత్తూరు గ్రామంలో రూ .40 లక్షలతో నిర్మించినగ్రామ సచి వాలయ భవనాన్ని, పెద్దకా ప్పప ల్లిలో రూ. 40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు జగనన్న తోనే రా ష్ట్రం అభివృద్ధి సాధ్యమని,మేనిఫెస్టోలోని పథకా లు 97శాతం అమలు చేసిన ఘనత మన వైఎస్ ఆర్సిపి ప్రభుత్వాని దే అని చెప్పారు. మం డలంలోని నిడిగుంట గ్రామంలో తెలుగుదేశం పార్టీ నుండి పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిలో సుబ్రమణ్యం, ఆనంద్, చిన్నారెడ్డెప్ప, రవీంద్ర, నందిని, చిన పాపు,రమేష్, నరేష్, హరీష్, సునీత భద్రాచలం గ్రామంలో తెలు గుదేశం పార్టీ నుండి పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిలో బాషాజాన్, ప్యారు ఖాన్, ముమీర్ బాషా, జాబీఉల్లా ఖాన్, శమీర్, మస్తాన్ ఖాన్, సయ్యద్ అన్వర్, సైపుల్లా, సల్మాన్, పెద్దకాపుపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నుండి పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిలో మాజీ సర్పంచ్ రమణ రెడ్డి, ఆర్లబండ గణేష్ రెడ్డి, మోహన్ రెడ్డి, గోవిందప్ప, ఈశ్వర్ రెడ్డి, మోహన, సంతోష్ రెడ్డి, మునిరత్నం రెడ్డియ,ల్లప్పనాగరత్నం రెడ్డి, గోవింద్ తదితరులు ఉన్నారు. వీరికి ఎమ్మెల్యే వెంకటేగౌడ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రెడ్డెప్ప, ఎంపీపీ ఎం రెడ్డెప్ప, జడ్పిటిసి సుష్మా బాగా రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ బాగా రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, తమ్మిరెడ్డి, సర్పంచులు ఎంపీటీసీలు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు గ్రామప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మొదటిపేజీతరువాయి....

## విద్యార్థులను చావభాధిన వారిపై చర్యలు తీసుకోవాలి: బండి చలపతి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :**ఎంజీఎం పాఠశా లలో ఫర్నిచర్ ధ్వంసం చేశారన్న విషయమై వి ద్యార్థులను చావభాధిన పోలీసులు, విద్యార్థులపై పోలీసులకు ఫిర్యాదు చేసిన పాఠశాల ప్రధానోపా ధ్యా యులపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఫ్ నాయకులు బండి చలపతి డిమాండ్ చేశారు. విద్యార్థులపై దాడికి పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోవాలంటూ మం గళవారం ఈస్ట్ పోలీస్ స్టేషన్ ముందు ఏఐఎస్ఎఫ్ అ ద్వర్యంలో ధర్నా చేపట్టి విద్యార్థులకు న్యాయం చేయా లని నినాదాలు చేశారు. బండి చలపతి మాట్లాడుతూ బైరాగిపట్టెడలోని మహాత్మా గాంధీ మెమోరియల్ స్కూల్ బాత్రూంలో ఫర్నిచర్ ధ్వంసం అయ్యాయని, స్కూల్ ప్రధానోపాధ్యాయులు కొంతమంది విద్యార్థులపై నేపం మోపెరన్నారు. చిట్టీల రూపంలో కొంతమంది విద్యార్థు లను బెదిరించి రాతపూర్వకంగా ఫిర్యాదు రాయించా ర న్నారు. ఆపై పోలీసులకు ప్రధానోపాధ్యాయులు ఫి ర్యాదు చేశారు. ఫిర్యాదుతో పోలీసులు ఎటువంటి విచారణ చేపట్టకుండా విక్షన రహితంగా విద్యార్థులపై పోలీసులు దాడికి పాల్పడ్డారన్నారు.ఆదివారం స్కూల్ గేటుకు తాళాలు వేస్తారని, ఇది కావాలనే బయట వారు చేసి విద్యార్థులపై అనవసరంగా నెపం నెట్టరన్నారు. ఇవేమీ ఆలోచించని స్కూల్ యాజమాన్యం పోలీసులు ఫిర్యాదు చేయించి వారి ద్వారా విద్యార్థులను చితక బాధరన్నారు. ఈ విధంగా విద్యార్థులపై దాడికి పాల్ప డడం పోలీసులకు సరికాదన్నారు. ఈ సంఘటనపై కలెక్టర్, మానవ హక్కుల పరిరక్షణ సమితికి ఫిర్యాదు చేసి, ఫిర్యాదు చేసిన స్కూల్ ప్రధానోపాధ్యాయులు పై చర్యలు తీసుకునే విధంగా కోర్టులో ఫీల్ వేస్తామన్నా రు. విద్యార్థులపై ఫిర్యాదు చేసి పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు విద్యార్థులను చావభా ధిన వారిపై చర్యలు తీసుకోవాలి

# రేపు మహిళా వర్సిటీ 21వ స్నాతకోత్సవం

### ముఖ్యఅతిథిగా రాష్ట్ర గవర్నర్ హాజరు : విలేకరుల సమావేశంలో విసి ఆచార్య భారతి వెల్లడి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**ఈ నెల 7 తేదీ శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం 21వ స్నాతకోత్సవం నిరస స్తున్నట్లు వర్సిటీ ఉపకులపతి ఆచార్య డి భారతి తెలిపారు. మంగళవారం సవేరా అతిధిగృహంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో స్నాతకోత్సవం వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గవర్నర్, వర్సిటీ ఛాన్సలర్ ఎస్.అబ్దుల్ నజీర్ హాజరవుతున్నట్లు తెలిపారు.మహిళా విశ్వవిద్యాలయం నాక్ కమిటీ చే ఏ ప్లస్ గ్రేడ్ సాధించిందని బోధన, పరిశోధన రంగాల్లో విశేషమైన, ఘననీయమైన అభివృద్ధిని సాధించిందని, పురోగతివైపు పయనిస్తుందన్నారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం 21వ స్నాతకోత్సవాన్ని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో నిర్వహించను ంద న్నారు. ఈ కార్యక్రమానికి మరో ముఖ్యఅతిథిగా ఇస్రో విశ్రాంత శాస్త్రవేత్త ఎన్.మంగళ మణి హాజరవుతారని, మహిళా వ ర్సిటీ డిగ్రీ నీ పద్మభూషణ్ అవార్డు గ్రహీత సింగర్ పి.సుశీల కు అందించడం జరుగుతుందన్నారు. ఈ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం గోల్డ్ మెడల్స్ ను సైన్స్ కోర్సులలో 30 మందికి, సోషియల్ సైన్సెస్ లో 21 మందికి, ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో 6 మంది విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. మహిళా వర్సిటీ బుక్ ప్రైస్ లను సైన్స్ శాస్త్రాలలో ఐదు మందికి, సోషల్ సైన్స్ శాస్త్రాలలో ఏడు మందికి ఇవ్వడం జరుగుతుందన్నారు. క్యాష్ ప్రైస్ అవార్డులను సోషల్ సైన్సెస్ లో ముగ్గురికి, ఇంజనీరింగ్ టెక్నాలజీలో ఒకరికి అందిస్తున్నామన్నారు. 21వ స్నాతకోత్సవంలో మొత్తం ప్రత్యక్షంగా 859 డిగ్రీ పట్టాలను, ఇన్ ఆబ్సెంట్ కింద 259 మందికి, ఇన్ అడ్వాన్స్ కింద 430 మంది, మొత్తం 1548 మంది ఈ స్నాతకోత్సవంలో డిగ్రీలను అందుకోనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ కుల సజీవులు ఆచార్య ఎన్. రజిని, ఆచార్య త్రిపురసుందరి, ఆచార్య జీవనజ్యోతి, ఆచార్య శ్రీదేవి, పిఆర్ఓ డాక్టర్ ఎన్. శ్రీరజిని పాల్గొన్నారు.

## అవగాహనతోనే ఆరోగ్యం సాధ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**నిరంతరం శ్రమిస్తున్న మహిళలు ఆరోగ్యం దృష్టిపై అవగాహన కలిగి ఉంటే ఆరోగ్యం సాధ్యమని మహిళా అధ్యయన కేంద్ర అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్.కే.హైమావతి తెలిపారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యయన కేంద్రం విభాగం తిరుచానూరు రోడ్డులోని మహిళా ప్రాంగణంలో శిక్షణ పొందుతున్న మహిళలకు, మహిళల పునరుత్పత్తి ఆరోగ్య సమస్యల పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్.కే.హైమావతి మాట్లాడుతూ ఈ సృష్టిలో కేవలం మహిళలకు మాత్రమే సంతానోత్పత్తిని కలిగించే వరం ఉందని. మహిళల పునరుత్పత్తి ఆరోగ్యానికి సంబంధించిన విషయాల పైన సరియైన అవగాహన లేకపోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. గర్భం ధరించక ముందు నుండి ఆరోగ్యపు అలవాట్లు వ్యాయామం, శారీరక పరిశుభ్రత, డాక్టర్ సలహాల మేరకు ఔషధాల వాడకం తదితర అంశాలలో అశ్రద్ధ చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నట్లయితే ఆరోగ్యకరమైన భావితరాలను అందించడానికి దోహదం చేస్తుందని వివరించారు. వివిధ రకాల క్యాన్సర్ల గురించి వివరిస్తూ వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యతను గురించి తెలియజేశారు. సకాలంలో స్పందించి ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లయితే అనేక అనారోగ్యాల నుండి మనల్ని మనం కాపాడుకొని, ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణంలో తమ వంతు కృషి చేయవలసినదిగా, అన్నింటిలో చురుకైన భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మహిళా ప్రాంగణం ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్.ఫర్జానా, సిబ్బంది మహిళా అధ్యయన కేంద్ర సిబ్బంది డాక్టర్ ఎం.ఇంద్రాణి పాల్గొన్నారు.

మొదటిపేజీతరువాయి....

## కమిషన్ నిబంధనల మేరకే ఎన్నికలు నిర్వహణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పారదర్శంగా నిర్వహించేందుకు క్లెయిమ్స్, అబ్జెక్షన్లు అంశాలను ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు తిరుపతి నియోజకవర్గ పరిధిలో చర్యలు తీసుకుం టామని ఓటర్ నమోదు అధికారి, కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ తెలిపారు. సార్వత్రిక ఎన్నికల సన్నద్ధతపై తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 267 పోలింగ్ బూతులు వుండగా, అందులో 1500 ఓటర్లు దాటిన పోలింగ్ బూతులు 4 వున్నాయని, కావున వాటికి సమీపంలోనే మరో 4 సహాయ బూతులు ఏర్పాటుకు ఎన్నికల కమిషన్ కు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాజకీయపార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ సెలవు పెట్టిన, మారిపోయిన బిల్వోల స్థానాల్లో వచ్చిన వారి వివరాలను అందించాలని కోరారు. దీనిపై కమిషనర్ స్పందించి త్వరలోనే వివరాలు అందిస్తామన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అన్ని చర్యలు భయపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఓటర్ నమోదు అదనపు అధికారులు అర్బన్ తహాసిల్దార్ వెంకట సూర్యనారాయణ రెడ్డి, కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డిప్యూటీ తహాసీల్దార్ అశోక్ రెడ్డి, ఎఈ ఆర్వోలు, ఎన్నికల సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :**ఎంజీఎం పాఠశాలలో ఫర్నిచర్ ధ్వంసం చేశారన్న విషయమై విద్యారులను చావభాధిన పోలీసులు, విద్యార్థులపై పోలీసులకు ఫిర్యాదు చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఫ్ నాయకులు బండి చలపతి డిమాండ్ చేశారు. విద్యార్థులపై దాడికి పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోవాలంటూ మంగళవారం ఈస్ట్ పోలీస్ స్టేషన్ ముందు ఏఐఎస్ఎఫ్ అద్వర్యంలో ధర్నా చేపట్టి విద్యార్థులకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. బండి చలపతి మాట్లాడుతూ బైరాగి పట్టెడలోని మహాత్మా గాంధీ మెమోరియల్ స్కూల్ బాత్రూంలో ఫర్నిచర్ ధ్వంసం అయ్యాయని, స్కూల్ ప్రధానోపాధ్యాయులు కొంతమంది విద్యార్థులపై నేపం మోపెరన్నారు. చిట్టీల రూపంలో కొంతమంది విద్యార్థులను బెదిరించి రాతపూర్వకంగా ఫిర్యాదు రాయించారన్నారు. ఆపై పోలీసులకు ప్రధానోపాధ్యాయులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుతో పోలీసులు ఎటువంటి విచారణ చేపట్టకుండా విక్షన రహితంగా విద్యార్థులపై పోలీసులు దాడికి పాల్పడ్డారన్నారు.ఆదివారం స్కూల్ గేటుకు తాళాలు వేస్తారని, ఇది కావాలనే బయట వారు చేసి విద్యార్థులపై అనవసరంగా నెపం నెట్టరన్నారు. ఇవేమీ ఆలోచించని స్కూల్ యాజమాన్యం పోలీసులు ఫిర్యాదు చేయించి వారి ద్వారా విద్యార్థులను చితక బాధరన్నారు. ఈ విధంగా విద్యార్థులపై దాడికి పాల్పడడం పోలీసులకు సరికాదన్నారు. స్పందించకపోతే అన్ని విద్యార్థి సంఘం నాయకులతో కలసి కార్యచరణ ప్రకటిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉదయ్ కుమార్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శి లు నవీన్, ప్రవీణ్ హరి కృష్ణ విద్యార్థుల తల్లి తండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ బడులతో మీ పిల్లల జీవితలను నాశనం చేయొద్దు : ఎస్ఎఫ్ఐ విజ్ఞప్తి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**లక్షల ఖర్చు పెట్టి విద్యార్థుల తల్లిదండ్రులు కార్పొరేట్ బడులలో చేర్చి వారి పిల్లల భవిష్యత్తు బాగుండాలని కలలు కంటారు. కానీ కార్పొరేట్ విద్య సంస్థలలో ఫీజులు మోతతో పాటు విద్యా, ఒత్తిడి, ర్యాంక్, మార్కులతో తల్లిదండ్రులను మోసం చేసి విద్యార్థులను మానసికంగా హింసిస్తున్న కార్పొరేట్ బడులతో మీ పిల్లలు జీవితాలను నాశనం చేసుకోవద్దు అని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అక్బర్, ప్రధాన కార్యదర్శి భగత్ రవి విజ్ఞప్తి చేశారు. మంగళవారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో విద్యాసంస్థల ప్రలోభాలకు గురయ్యే ఐయేసి విద్యార్థులు జీవితాలు నాశనం చేయొద్దు అంటూ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థలు ర్యాంకు, మార్కు, అంటూ ప్రచారం చేయడం తప్ప విద్యార్థుల ఎదుగుదలకు ఏమాత్రం కృషి చేయకుండా జీవిత పాఠాలను చెప్పకుండా విద్యార్థులను గురి చేస్తున్నారని ఆరోపించారు. కార్పొరేటు కళాశాలలో వివక్షతతో కూడిన విద్యా విధానం అమలవుతుందని, దీనిపై ఆర్ఐఓ స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒకే కళాశాలలో 5 రకాల తోకలుతో కూడిన కోర్స్ లు పెట్టి విచ్చలవిడిగా ఫీజుల వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఒకే కళాశాలలో అందరికీ సమానంగా విద్యా అందించాల్సిన వారు ఫీజును బట్టి విద్యార్థులకు విద్యాను అందిస్తునరాన్ని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఆగడాలు అరికట్టడంలో ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారులు మొద్దు నిద్ర నుండి బయటకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అశోక్, హరిత, ప్రసాద్, తేజ, జిల్లా నాయకులు సుష్మిత, ఉమేష్, గురవయ్య పాల్గొన్నారు.



## మహబూబ్ బాషా కు సన్మానం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్...**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎంపికైన మహబూబ్ బాషాను, రాష్ట్ర వాణిజ్య విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీగా మన్నూరు జయకుమార్ ను తిరుపతి కోపరేటివ్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ మేరకు పులిగోరు మురళీకృష్ణ నివాసం వద్ద పార్టీ నాయకులతో కలిసి సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ కు వారి కృతజ్ఞతలు తెలిపారు. మహబూబ్ బాషాను సన్మానించిన వారిలో టౌన్ బ్యాంకు మాజీ వైస్ చైర్మన్ రామూర్తి రాయ ల్, మాజీ డైరెక్టర్లు బాల సుబ్రహ్మణ్యం రెడ్డి, మునిరామయ్య, నశ్రు దిన, ముజాముదిన్ పాల్గొన్నారు.

## నిస్వార్థ నాయకుడు నా తండ్రి పులివర్తి నాని

మహిళలు హారతులు పట్టగా.. యువత గజమాలలతో సత్కరించారు. వినీల్ ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలను గురించి ప్రజలకు వివరించారు.రాష్ట్రంలో పరిస్థితులను యువత అర్థంచేసుకొని ప్రజల్లో కూడా చైతన్యం తీసుకురావాలని పులివర్తి వినీల్ కోరారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే యువత భవిష్యత్తుకు మంచి మార్గం తీసుకొస్తారన్నారని, నిస్వార్థ నాయకుడు నా తండ్రి పులివర్తి నాని తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. ప్రతియేటా జాబ్ క్యాలెండర్ తీసుకువస్తానని ఈ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేశారని అన్నారు. మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను దగా చేస్తున్నారని మండపడ్డారు. విద్యాభ్యాసం పూర్తి చేసుకుని 6,17,000 వేల మంది ఏపీ లో ఉద్యోగాలు కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే ఉద్యోగాలు రాక బ్రతుకు తెరువు కోసం వలస వెళ్లిపోతున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ భృతి పథకం అమల్లోకి వస్తుందన్నారు. బాగా చదువుకొని, ఉద్యోగం దొరకని వారికి.. నెల నెలా నిరుద్యోగ భృతి వస్తే.. కనీసం ఆ డబ్బుతో వారు తల్లిదండ్రులపై ఆధారపడకుండా.. తమకు ఉపాధి దొరికే వరకూ ప్రయత్నం సాగించే వీలు ఉంటుందన్నారు.

## శ్రీశైల శ్రీ భ్రమ రాంబిక మల్లి కార్జున స్వామివారికి

# కాణిపాకం వరసిద్ధుని పట్టు వస్త్రాలు



**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం తరపున ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి, ఆలయ ఈవో ఎ. వెంకటేశులు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీశైల శ్రీ భ్రమరాంభిక మల్లికార్జున స్వామి వారికి మంగళవారం ఉదయం పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు, శేష వస్త్రాలను కాణిపాకం ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ ఎ. మోహన్ రెడ్డి, ఆలయ ఈవో ఎ వెంకటేశులు చేతులు మీదుగా శ్రీశైలం ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ చక్రపాణి రెడ్డి, శ్రీశైలం ఆలయ ఈవో పెద్ది రాజులకు అందజేశారు. ఈసందర్భంగా ఆలయ సంప్రదాయ ప్రకారం శ్రీశైలం ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ చక్రపాణి రెడ్డి, శ్రీశైలం ఆలయ ఈవో పెద్ది రాజు, వేదపండితులు,అర్చకులు ఘనంగా స్వాగతంపలికారు.అనంతరం వారు స్వామి వారి దర్శనం భాగ్యం కల్పించారు. తరువాత వేదపండితులు చే అశ్వరచన చేసిన అనంతరం శ్రీశైలం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈకార్యక్రమంలో శ్రీశైలం ఎఈవోలు హరిదాసు, స్వాములు, మోహన్, సూపర్ డెంట్ శ్రీనివాసులు, కాణిపాకం ఆలయ సూపర్ డెంట్లు కోదండపాణి టెంపుల్ ఇన్ స్పెక్టర్ రమేష్,అర్చకులు వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.



# భక్తులకు కనువిందు చేస్తున్న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి

- బ్రహ్మోత్సవాల్లో ఉదయం హనుమంత వాహనంపై
- రాత్రి గజవాహనంపై ఊరేగిన వేంకటాద్రిరాముడు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** కళ్యాణ వెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తోంది. స్వామివారు ఉదయం ఒక వాహనంపై రాత్రి మరో వాహనంపై కొలువై భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తూ కనువిందు చేస్తున్నారు. శ్రీనివాస మంగాపురం గోవింద నామ స్మరణలతో ఆధ్యాత్మిక వాతావరణంలో కళ్యాణ శ్రీనివాసుడి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో మంగళవారం ఉదయం శ్రీనివాసుడు శ్రీరాములు వారి అలంకారంలో హనుమంత వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. వాహనసేవ ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఉత్సవం కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. హనుమంత వాహనంపై కొలువైన కళ్యాణ వెంకన్న దర్శించుకుంటే అంతా మంచి జరుగుతుందని ఇక్కడ ప్రజల నమ్మకం. భక్తులు పెద్ద సంఖ్యల విచ్చేసి కళ్యాణ వెంకన్నకు కర్పూర నీరాజనాలు సమర్పించారు.

**వైభవంగా వసంతోత్సవం:** మధ్యాహ్నం 2 నుండి 3 గంటల వరకు శ్రీవారి కల్యాణమండపంలో వసంతోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. శ్రీదేవి భూదేవితో కూడిన కళ్యాణ వెంకటేశ్వర స్వామికి కళ్యాణ మండపంలో విశేషంగా పూజలు నిర్వహించారు. శాస్త్రోక్తంగా వేద మంత్రాల నడుమ రిత్వికుల స్వాములవారికి ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం వసంతోత్సవాలు నిర్వహించారు.

**గజవాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన కళ్యాణ వెంకన్న:** తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం శ్రీనివాస మంగాపురంలో వెలసిన కళ్యాణ



వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం గాజువాహనంపై కొలువై భక్తులకు కల్పించారు. గజవాహనంపై కొలువైన కళ్యాణ శ్రీనివాసులు శ్రీనివాస మంగాపురం పురవీధుల్లో ఊరేగారు. వృషభలు అశ్వాలు గజాలు వాహనం ముందుగా వెళుతుండగా, భక్తుల కోలాటాలు చెక్కభజనలు గోవింద నామ స్మరణలతో స్వామి వారి కీర్తి ఇనుమడింప చేస్తూ వాహన సేవ కోలాహలంగా ముందుకు సాగింది. వాహనసేవలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, వైఖానస ఆగమ సలహాదారులు మోహన రంగాచార్యులు, సూపరింటెండెంట్ చెంగల్రాయులు, ఆలయ అర్చకులు బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## సూర్య వార్తకు స్పందన

# మోపురుపల్లి చెరువును పరిశీలించిన ఇంచార్జి ఈఓ పీఆర్డీ చిరంజీవి



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** మండలంలోని మోపురుపల్లి చెరువుకు వేలంపాటను నిర్వహించండి, పంచాయతీ ఆదాయంకు గండికొట్టే వారిపై చర్యలు చేపట్టండి అంటూ నేటి దినపత్రిక సూర్యలో శీర్షిక వెలువడిన విషయం తెలిసిందే!,దీనిపై స్పందించిన ఇంచార్జి ఈఓపిఆర్డీ చిరంజీవి, పం చాయతీ కార్యదర్శి రాజేశ్వరి క్షేత్ర స్థాయిలో, చెరువు వద్దకు వెళ్లి పరిస్థితిని గమనించారు. అక్కడున్న వారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. చెరువుకు సంబందించిన నీరు,నీటిలో ఉన్న జల సంపదపై ఏదైనా ప్రభుత్వ ఉత్తర్వులు ఉంటే తనకు అందజేయాలని పంచాయతీ కార్యదర్శిని కోరారు.అర్జీదారులలో ఒకరు ఈ విషయంపై గత మూడు నెలలు నుండి పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరిని వివరాలు అడిగినప్పటికి స్పందించకపోవడం, అందుకు సంబందించిన ప్రభుత్వ అధికారిక ధ్రువ పత్రాలు పొందడంలో ఆమె విధి నిర్వహణలో శ్రద్దకు చక్కని ఉదాహరణ అన్నారు. ఈ చెరువుపై మరెవరికో పెత్తనం ఉంటే అందుకు సంబందించిన ధ్రువీకరణ పత్రాలు



గ్రామస్థులకు చూపడం వలన అధికారులకు వచ్చే నష్టం ఏమిటని అర్జీదారులు అంటున్నారు. చెరువులో చేపలు పెంపకంపై అధికారులు ఏమి నిర్ణయం తీసుకుంటారు అన్నది వేచి చూడాల్సిందే.

# స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే మొదటి ప్రాధాన్యత

## తిరుపతి ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణ కాంత్ పటేల్



**తిరుపతి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయం జిల్లా నూతన ఎస్పీగా కృష్ణ కాంత్ పటేల్ బాధ్యతలు స్వీకరించారు. 2018 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన ఈయన గతంలో రంపచోడవరం ఏఎస్పీగా, కర్నూలు జిల్లా ఎస్ఈబి అదనపు ఎస్పీగా, విజయవాడ కమిషనరేట్ లో శాంతి భద్రతల డిసిపిగా విధులు నిర్వర్తించారు. ఈ నేపథ్యంలో సాధారణ బదిలీలలో భాగంగా తిరుపతి జిల్లా ఎస్పీగా మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా రానున్న సార్వత్రిక ఎన్నికలు నిర్వహణకు మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. అత్యంత ఖచ్చితత్వంతో సమగ్రంగా ప్రణాళికలను రూపొందించి ముందుకు తీసుకువెళ్తా మన్నారు. అలాగే తాను, తన టీం అయిన జిల్లా పోలీసులు అందరం కలసి మొదటి ప్రాముఖ్యత గా తీసుకొని అమలు పరుస్తామన్నారు. త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికల దృష్ట్యా ఎన్నికలకు సన్నాహక చర్యలలో భాగంగా అంతర్ రాష్ట్ర, జిల్లా చెక్పోస్టుల వద్ద తగిన పోలీసు సిబ్బందిని, కేంద్ర సాయుధ బలగాలను నియమించి సమర్థవంతంగా తనిఖీలు చేపట్టి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉక్కు పాదం మోపుతామని స్పష్టం చేశారు. తిరుపతి అంటే ప్రముఖ పుణ్యక్షేత్రం నిత్యం భక్తులు తాకిడి ఉంటుందన్నారు. దీంతో భక్తులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, మానవసేవయే మాధవ సేవగా భావించి వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా, శాంతి భద్రతలను కాపాడుకుంటూ, అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా జిల్లాలో శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం, శ్రీ సిటీ పారిశ్రామిక వాడ, వంటి సంక్లిష్టమైన మౌలిక సదుపాయాలు నెలకొని ఉన్నాయి. ఇక్కడ కూడా తగిన గట్టి భద్రతా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా తిరుపతి జిల్లా తమిళనాడు రాష్ట్రంలో ఎక్కువగా సరిహద్దును కలిగి ఉందని, కర్ణాటకకు దగ్గరగా ఉండటం వలన, ఇరుగుపొరుగు జిల్లాల పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి సరిహద్దుల ద్వారా ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా తనిఖీలను ముమ్మరం చేస్తామన్నారు. పోలీసులు ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ చట్ట ప్రకారం నిర్దేశించిన విధులను నిర్వహించాలని, తన టీం అయిన జిల్లా పోలీసులకు పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల సమయంలో మీడియా వారి సహాయ సహకారం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ దేవరాజ్ మనీష్ పాటిల్, అదనపు ఎస్పీలు వెంకట్రావు, కులశేఖర్, విమల కుమారి, జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు పాల్గొని పుష్పగుచ్చాలు అందజేసి జిల్లా ఎస్పీకి ఘనంగా స్వాగతం పలికారు.

# వెంకయ్య నాయుడుకి ఘన స్వాగతం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడును బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. మంగళవారం తిరుపతికి విచ్చేసిన ఆయనకు పద్మావతి అతిథి గృహం వద్ద ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడుకు కేంద్ర ప్రభుత్వం పద్మవిభూ షణ్ అందుకోవడం పట్ల బిజెపి రాష్ట్ర కార్యదర్శి సుబ్రహ్మణ్యం ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుం డాల గోపీనాథ్, జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప, రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్, బిజెపి సీని యర్ నాయకులు సుబ్రహ్మణ్యం యాదవ్, టి.సుబ్ర హ్మణ్యం రెడ్డి, పెనుబాల చంద్రశేఖర్, దీపక్ యాదవ్, దయానంద్, గాలి పుష్పలత నరేష్ నాయుడు, కాయం హరి, దీపక్ యాదవ్ పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి పెద్దిరెడ్డి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి పర్యటనలో భాగంగా బోయకొండ వద్ద రూ.1.89 కోట్ల తో నెడ్ క్యాప్ ఏర్పాటు చేసిన 300 కే.వి సోలార్ రూఫ్ టాప్ పవర్ ప్లాంట్‌ను ప్రారంభించిన మంత్రి. అదేవిధంగా రూ.25 లక్షలతో బోయకొండ వద్ద నూతనంగా నిర్మించిన ఉద్యానవనంను ప్రారంభించిన మంత్రి కార్యక్రమంలో వైకాపా రాష్ట్రకార్యదర్శి పెద్దిరెడ్డి, పికేఎం ఉడా చైర్మన్ వేంకటరెడ్డి యాదవ్, చిత్తూరు చుడా చైర్మన్ పురుషోత్తం రెడ్డి, బోయకొండ ఆలయ చైర్మన్ నాగరాజ రెడ్డి, చౌడేపల్లి వైకాపా అధ్యక్షులు కూరపర్తి అంజిబాబు. జడ్పిటిసి నడింపల్లి దామోధర్ రాజు, ఎంపిపి గాజుల రామ్మూర్తి, సర్పంచ్ సోని, బోయకొండ ఆలయ కార్యనిర్వాహణ అధికారి చంద్రమౌళి, ఆసుపత్రి అభివృద్ధి కమిటి చైర్మన్ కళ్యాణ్ భరత్, సింగిల్ విండోచైర్మన్ రవిచంద్రా రెడ్డి, వైస్ ఎంపీపీలు నరసింహాయాదవ్, సుధాకర్ రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ రుక్మిణమ్మ, బోయకొండ కమిటీ సభ్యులు పవన్, యువజన విభాగం కార్యదర్శి హరీష్ రాయల్, ఎంపిటీసీ తొండాశ్రీరాములు, యస్సి సెల్ అధ్యక్షుడు వరదన గోవిందయ్య, వాణిజ్య విభాగాల రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గ్రంథెం మంజునాథ్, సోషియల్ మీడియా కో ఆర్డినేటర్ ఎం. జయచంద్ర, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## బీజేపీ తీర్థం పుచ్చుకున్న టీడీపీ నేత అశోక్ రాజు

**- మోదీ అడుగు జాడల్లో నడుస్తానని హామీ**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రెండు రోజుల కిందట తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసిన ఆ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ కొండూరు అశోక్ రాజు మంగళవారం భారతీయ జనతా పార్టీలో చేరారు. జయవాడ భాజపా రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి సమక్షంలో భారతీయ జనతా పార్టీ కండువా కప్పుకున్నారు. బీజేపీ సిద్ధాంతాలు, ప్రధాని నరేంద్ర మోదీ అభివృద్ధికి మంత్రముగ్ధులై, తెలుగు దేశం రాష్ట్ర అధినేత చంద్రబాబు నాయుడు వ్యక్తిగత సహాయకులు, సీనియర్ టీడీపీ నాయకుడు, పుత్తూరు సిద్ధార్థ్ ఇంజనీరింగ్ కాలేజీల అధినేత ఆశోక్ రాజు బీజేపీలో చేరారు. రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి చేతుల మీదుగా బిజెపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అశోక్ రాజు మాట్లాడుతూ భాజపా సిద్ధాంతాలు, మోదీ విధానాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం చిత్తూరు జిల్లా అధ్యక్షులు జగదీశ్వర నాయుడు, జిల్లా ఇన్చార్జి రాటకొండ విశ్వనాధ్, మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నిషిధారాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలకం ఈశ్వర్ ప్రసాద్, సీనియర్ నాయకులు నారాయణ స్వామి నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శులు అట్లూరి శ్రీనివాసులు, కె.వెంకటముని, రమేష్ నాయుడు, తులసీనాధ్, జిల్లా కార్యదర్శి బాబు, నగరి అసెంబ్లీ కన్వీనర్ హరి, ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ వివేకానందరెడ్డి హత్య కేసులో జగన్‌రెడ్డి పాత్రపై విచారణ జరిపించాలి

**- చిత్తూరు టీడీపీ నాయకుల డిమాండ్**

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** మాజీ ఎంపీ వివేకానందరెడ్డి హత్య కేసులో జగన్‌రెడ్డి పాత్రపై విచారణ జరిపించాలని చిత్తూరు టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ లబ్ధి కోసమే వివేకానంద రెడ్డిని జగన్ ముఠాని హతమార్చిందన్నారు. గొడ్డలిపోటుతోనే బాబాయ్ చనిపోయాడని జగన్మోహన్‌రెడ్డి అంత ఖచ్చితంగా ఎలా చెప్పగలడన్నారు. సిబిఐ పిటిషన్ వేస్తామంటే సునీత రెడ్డిని జగన్ మోహన్ రెడ్డి ఎందుకు ఆపాడు? మొదట సిబిఐ విచారణ గురించి జగన్మోహన్ రెడ్డి ఆ తర్వాత వద్దు అనడానికి కారణం ఏమిటి అన్నది జగన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత సిబిఐ విచారణ పిటిషన్ ను ఎందుకు వెనక్కి తీసుకున్నాడు. బాబాయిని చంపిన అబ్బాయిని రక్షించడం వెనక అంతర్యం ఏమిటి తేలాలి. అలాగే సునీత రెడ్డి లేవనెత్తిన అనుమానాల న్నిటికీ జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పి ఆ తర్వాత ఎన్నికలలో ఓట్లను అడగాలని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి వెంకటీల సురేంద్ర కుమార్, చిత్తూరు జిల్లా పార్టీ అధ్యక్షులు పులివర్తి నాని, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, చిత్తూరు టీడీపీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్‌లు డిమాండ్ చేశారు.



## కృపాలక్ష్మిని అభినందించిన ఎంపీటీసీ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్తగా వ్యవహరిస్తున్న ఉపముఖ్యమంత్రి కుమార్తె కృపాలక్ష్మిని పెరుమాళ్ళపల్లి ఎంపీటీసీ తోకల మురళిరెడ్డి మంగళవారం అభినందించారు. కృపా లక్ష్మి స్వగృహంలో ఎంపీటీసీ కలిసి అభినందనలు తెలిపారు. జీడి నెల్లూరులో వైసీపీ పార్టీ విజయం సాధించడం తధ్యమని భరోసా ఇచ్చారు.

## శ్రీకాళహస్తిలో జనసేన వరహి ప్రచార వాహనాలకు స్వాగతం

**- శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన ప్రచారం వాహనాలను ప్రారంభించి, వాహనాన్ని స్వయంగా నడిపిన శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి, కొట్టె వారి సహకారంతో ఏర్పాటు చేసిన జనసేన ప్రచార వాహనాల ప్రచారం టీడీపీ – జనసేన కూటమి విజయానికి తొడ్పాడుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్,కంఠ రమేష్, కొట్టె సాయి, ముని కుమార్, మహేష్, జయప్రకాశ్, టీడీపీ – జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యారంగంలో మహిళా టీచర్ల పాత్ర సదస్సును జయప్రదం చేయండి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** విద్యారంగంలో మహిళా టీచర్ల పాత్ర సదస్సును జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 చిత్తూరు జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్, కార్యదర్శి నాదముని అదనపు కార్యదర్శి చంగల్ రాయ మందడి, ఏ పి సి పి ఎస్ ఈ ఏ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సమీర్ పిలుపునిచ్చారు. మార్చి 8 వ తేదీన ఉదయం 10 గంటలకు లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని విద్యారంగంలో మహిళా టీచర్లూ పాత్ర సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి చిత్తూరు మండల విద్యా శాఖధికారిలు సెల్వరాజు, మోహన్ ఉపాధ్యాయ ఉద్యమ సీనియర్ నాయకులు ఆనంద నాయుడు పాల్గొంటారు. అనంతరం పలువురు ఉత్తమ మహిళా టీచర్లను సన్మానించడం జరుగుతుందని, కావున టీచర్లు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఒక ప్రకటనలో తెలియజేశారు.

## హస్త కళల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : చైర్మన్ విజయలక్ష్మి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఏర్పేడు గ్రామంలో ఏపీహెచ్డిసి,డిసిహెచ్ సంయుక్తంగా సుమారు రూ.4లక్షల 27 వేల వ్యయంతో నిర్వహిస్తున్న డిజైన్ అండ్ టెక్నాలజీ డెవలప్మెంట్ వర్క్ షాప్ డిడిడబ్ల్యూ కలంకారీ పెయింటింగ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌కు ముఖ్య అతిథిగా హాజరై అక్కడి మహిళా హస్త కళాకారులకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమాలను పర్యవేక్షించి వారు వస్త్రాలపై ఎంతో అద్భుతంగా చిత్రీకరించిన బొమ్మలను, రామాయణ సన్నివేశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ లేపాక్షి చైర్ పర్సన్ బడిగించల విజయలక్ష్మీ మరియు బడిగించల చంద్రమౌళి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అల్ ఇండియా వీవర్స్ పెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిలకించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుచూ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి నవరత్నాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అనేక మంది హస్త కళాకారులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నార న్నారు. అమ్మఒడి, వైఎస్సార్ చేయూత,జగనన్న, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ విద్యాదీవన వంటి పథకాలు కళా కారులకందించి వారి జీవితాలలో వెలుగు నింపారన్నారు. ఏపీహెచ్డిసి, డిసిహెచ్ సంయుక్తంగా రాష్ట్రవ్యాప్తంగా అనేక ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ నిర్వహించడం జరుగుతాఉంది అన్నారు.ఇందులో భాగంగా ఏర్పేడు మండల ప్రధాన కేంద్రంలో ఉన్న మహిళా హస్త కళాకారులకు ఆధునిక కలంకారీ పెయింటింగ్స్ డిజైన్స్‌పై సుమారు 30 మంది మహిళలకు శిక్షణ అందిస్తున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి శ్రీనివాసం లేపాక్షి మేనేజర్ చలమత్తూరు రవి, సిబ్బంది శ్రీధర్, వై వీరాంజనేయులు, మాస్టర్ క్రాఫ్స్ మెన్ గుణశేఖర్ సాయీ, డిజైనర్ నవీన్ కుమార్, ముని పాల్గొన్నారు.



హస్త పరిశీలిస్తున్న చైర్మన్ విజయలక్ష్మి

## వర్మీ కంపోస్ట్ తయారీపై శిక్షణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కీటక శాస్త్ర విభాగంలో గ్రామీణ మహిళలకు వర్మీ కంపోస్టు తయారీ విధానంపై శ్రీవెంకటేశ్వర కళాశాలలో మంగళవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి ప్రభాకర్ రెడ్డి హాజరై మాట్లాడారు. గ్రామీణ మహిళలు ఇంటిలోని వ్యర్థాలు పశువుల ఎరువును ఉపయోగించి వారి ఇంటి వద్దనే కంపోస్ట్ ను తయారు చేసుకోవచ్చుఅన్నారు. దీనివలన గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పెరటి తోటలకు విరివిగా వర్మి కంపోస్టు ఉపయోగించడం తద్వారా రసాయన రహిత ఆకుకూరలు కూరగాయలను గ్రామీణ మహిళలు ఇంటి వద్ద పండించవచ్చని చెప్పారు. పట్టణ ప్రాంతాలలో ఈ మధ్యకాలంలో ప్రాచుర్యం పొందిన మిద్దె తోటలకు కంపోస్ట్ ఎరువును సరఫరా చేయడం ద్వారా ఆదాయాన్ని పొందవచ్చుని తెలిపారు. అనంతరం కీటక శాస్త్ర విభాగ ప్రొఫెసర్ డాక్టర్ ఎం రాజశ్రీ మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయ విధానాలకు ప్రాచుర్యం పెరుగుతున్న ఈ సందర్భంలో వర్మీ కంపోస్ట్ ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. తద్వారా నేరుగా పశువుల, ఎరువులు ఉపయోగించడం కంటే ఎరువును వృద్ధిచేసి వర్మీ కంపోస్ట్ గా మార్చడం ద్వారా ఎక్కువ పోషకాలను పంటలకు అందించవచ్చన్నారు. వర్మీ వాష్ తయారీ ద్వారా పంటలకు రోగ నివారణగా పిచికారి చేసుకోవచ్చని, వర్మీ కంపోస్ట్ కు ట్రైకోడెర్మా వెరైటీ లాంటి బయో ఏజెంట్లను కలపడం ద్వారా వీటి పోషక విలువలను మరింత వృద్ధి చేయవచ్చు అని మహిళలకు సూచించారు. మహిళలకు కళాశాలలో ఏర్పాటు చేసిన వర్మీ కంపోస్ట్ యూనిట్‌లో తయారీ విధానాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కీటక విభాగ శాస్త్ర ప్రొఫెసర్ డాక్టర్ ఎం ఎస్ వి చలం సిబ్బంది పాల్గొన్నారు.



## సామాజిక కార్యకర్త మునిలక్ష్మీ పై దాడికి ఖండన

**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో జరిగే పలు సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే సామాజిక కార్యకర్త శ్రీమతి ఎన్. ముని లక్ష్మి పై గుర్తు తెలియని కొందరు దుండగులు దాడికి పాల్పడటాన్ని సిపిఎం నేతలు వి. నాగరాజు, కందారపు మురళిలు ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. మంగళవారం నాటి ఉదయం సిపిఎం నేతలు ముని లక్ష్మి ని ఆమె స్వగృహంలో పరామర్శించారు.ఈ సందర్భంగా జరిగిన ఘటన పూర్వా పరాలను ముని లక్ష్మి సిపిఎం నేతలకు వివరించారు. సోమవారం నాటి రాత్రి కుర్రకాల్వ వద్ద పేద పిల్లల కొరకు తాను నిర్వహిస్తున్న ట్యూషన్ సెంటర్‌కు వెళ్లి,తన కుమార్తెతో పాటు స్కూటర్ పై వస్తుండగా గుర్తుతెలియని కొందరు దుండగులు తనపై కత్తితో దాడికి పాల్పడ్డారని,కత్తి గురి తప్పి జాకెట్ కు తగలడంతో చిరిగి పోయిందని,తాను కిందపడిపోయానని.. గాయాలయ్యాయని, చుట్టుపక్కల వారు గమనిస్తున్నారని భయపడి దుండగులు పారిపోయారని బాధిత మహిళ మునిలక్ష్మి సిపిఎం నేతలకు వివరించారు. సేవా కార్యక్రమాలలో పాల్గొనె మునిలక్ష్మీ పై దాడి అమానుషమైందని తక్షణం జిల్లా పోలీసు యంత్రాంగం తమ సాంకేతిక పరిజ్ఞానంతో దాడికి పాల్పడిన వారి పూర్వా పరాలను గుర్తించాలని, దుండగులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సిపిఎం నేతలు వందవాసి నాగరాజు,కందారపు మురళి నూతన ఎస్పీకి విజ్ఞప్తి చేశారు.





ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న వైసీపీ నాయకులు

## సంక్షేమ పథకాలు అందాలంటే జగన్ ప్రభుత్వం రావాలి

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాలలో 197రామాపురం పంచాయతీ నందు మంగళవారం వైయస్సార్ పార్టీ సమన్వయకర్త విజయానంద రెడ్డి విస్తృత పర్యటన నిర్వహించారు. ప్రతి ఒక్కరిని చిరునవ్వుతో పలకరించారు.ఈ సందర్భంగా విజయానంద రెడ్డి ప్రతి గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలంటే మళ్ళీ జగన్ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. మీ కుటుంబానికి ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూరాకే నేను మళ్ళీ ప్రజల్లో వచ్చి ఓటు అడుగుతానని జగన్మోహన్ రెడ్డి స్పష్టంగా తెలిపారు. చెప్పి, చెప్పినట్లే చేసిన నేత జననేతను మళ్ళీ గెలిపించే బాధ్యత మనదేనని ప్రతి ఒక్కరూ ఆలోచించి మీ అమూల్యమైన ఓటును వైఎస్ఆర్సిపి పార్టీకే వేసి మళ్లీ గెలిపించి ప్రజల్లో చైతన్యం తేవాలని ఆయన ప్రజలకు వివరించారు .2024 ఎన్నికల్లో కురుక్షేత్ర మహాసంగ్రామానికి సిద్ధంగా కావాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు .జగనన్న నాయకత్వాన్ని మరింత బలోపేతం చేద్దామని జగనన్నత కలిసి భవిష్యత్తు అభివృద్ధి వైపు అడుగుల వేద్దామని ఆయన ప్రజలకు సూచించారు. నిరుపేదలకు ఉజ్వల భవిష్యత్తును అందించగల ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డిని అందుకే మీ ఓటును సద్వినియోగం చేసి అధిక మెజారిటీతో గెలిపించాలని రామాపురం ప్రజలకు సూచించారు. ప్రతి ఒక్కరూ అభివృద్ధి చూసి ఓటు వేయాలన్నదే తమ ధ్యేయమని సమన్వయకర్త విజయానంద రెడ్డి ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రచారంలో సాగించారు. కార్యక్రమంలో గుడిపాల మండల వైసీపీ మండల అధ్యక్షుడు జనార్ధన్ మండల యూత్ ప్రెసిడెంట్ శింబు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు

**- శ్రీకాళహస్తి డిఎస్‌పి ఉమా మహేశ్వర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి నందు బాల్య వివాహాల నిర్మూలనపై గోడపత్రిక విడుదల చేశారు. బాల్య వివాహాల నిర్మూలించడంలో ప్రగతి స్వచ్ఛంద సంస్థ కృషి చేస్తున్నది. దీని లో బాగంగా బాల్యవివాహాల నిర్మూలనకు సంబందించిన గోడపత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి అతిదిగా వచ్చిన డిఎస్పీ మహేశ్వరరెడ్డి చేతుల మీదుగా ఈ గోడ పత్రికలను విడుదల చేశారు. డిఎస్పీ మహేశ్వరరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్యవి వాహాలు చేసుకోవడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ప్రతిఒక్క అమ్మాయి తనకు 18 సంవత్స రాలు వచ్చేవరకు, అబ్బాయిలు అయితే 21 సంవత్సరాలు వచ్చేవరకు పెళ్లి చేసుకోకూడదని తెలిపారు. చట్ట ప్రకారం పెళ్లి వయస్సు రాని పిల్లలకు పెళ్ళిళ్ళు చేసినా లేక పెళ్లి ప్రయత్నాలు చేసిన ఎడల వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొనడం జరుగుతుందని తెలిపారు. ప్రగతి మండల కోఆర్డినేటర్ ప్రభాకర్, రామచంద్ర మాట్లాడుతూ చిన్న వయసులో పెళ్లి చేసు కోవడం వలన కలిగే నష్టాల గురించి వివరించారు. బాల్య వివాహాల వలన పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుంది అని తెలిపారు. చిన్న వయసులో బాల్య వివాహాలు చేయడం వలన ఆడ పిల్లలు అనారోగ్యం పాలవుతారన్నారు అని తెలిపారు.. ఈ కార్యక్రమంలో డిఎస్పీ మహేశ్వర్ రెడ్డి, ప్రగతి సిబ్బంది ప్రభాకర్, రామచంద్ర, తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ మురళి కృష్ణకు కేంద్ర సంస్థ విశిష్ట పురస్కారం



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** టిటిడి ఆయుర్వేద వైద్యశాలతో పాటు తిరుపతి నగరంలో 36 సంవత్సరాలుగా డాక్టర్ మురళీకృష్ణ ఆయుర్వేద వైద్యులుగా విశేష సేవలు అందించారు. దక్షణ భారత దేశం లో ఆయన ఒక ప్రత్యేక గుర్తింపు పొందా రు. ఆయన చేసిన సేవలను గుర్తించిన ఆయుష్ అనుబంధ సంస్థ నేషనల్ అకాడమీ ఆఫ్ ఆయుర్వేదిక్ అత్యున్నత పురస్కారాన్ని అందజేసింది ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ మురళీకృష్ణను ఫెలో ఆఫ్ నేషనల్ అకా డమీఆఫ్ ఆయుర్వేదిక్ అవార్డు ప్రధానం చేశారు. కేంద్ర ఆయుష్ విభాగం కార్యదర్శి డాక్టర్ రాజేష్ కొటేచా డాక్టర్ మురళీకృష్ణ ను ఘనంగా సన్మానించడం జరిగింది. డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ భారతీయ సనాతన వైద్య విధానాన్ని ప్రజలందరికీ అందించేందుకు కృషి చేస్తు న్నట్టు వెల్లడించారు. చికిత్సపరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలు సంపూర్ణ ఆరో గ్యంతో జీవించేందుకు ఆయుర్వేదం చక్కని మార్గ నిర్దేశమని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ ఆయుర్వేద విద్యాపీఠం అధ్యక్షులు పద్మభూషణ్ వైద్య దేవేంద్ర త్రిగ్రురు, నేషనల్ అకా డమీ డైరెక్టర్ డాక్టర్ వందన, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద డైరెక్టర్ తనుజ నేస్త్రి పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పని దినాలు వంద శాతం పూర్తి చేయండి

**- జిల్లా నీటి యాజమాన్య సంస్థ సహాయపదక సంచాలకులు బి సుబ్రహ్మణ్యం**



**ఉపాధి హామీ పనులు క్షేత్ర సహాయ పరిశీలిస్తున్న జిల్లా నీటి యాజమాన్య సంస్థ సహాయపదక సంచాలకులు బి సుబ్రహ్మణ్యం**

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పులికల్లు గ్రామపంచాయతీ పరిధిలోని గొడుగు మానిపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను చిత్తూరు జిల్లా నీటి యాజమాన్య సంస్థ సహాయపదక సంచాల కులు బి సుబ్రహ్మణ్యం క్షేత్రస్థాయిలో పను లను పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం నందు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లతో, సాంకేతిక సహాయకు లకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన పని దినాలను పూర్తి చేయాలని, ప్రతి గ్రామపంచాయతీలో కూడా వందమందికి తగ్గకుండా కూలీలను సమీకరించాలని, సరాసరి వేతనం 272 రూపాయలు తగ్గకూడదని, మండలంలో ఉపాధి హామీ పని దినాల రికార్డులను అన్నీ కూడా పూర్తిగా అప్డేట్ చేయవలె నని, అలాగే ప్రతినెల ఉద్యానవన శాఖ ద్వారా జరుగుతున్న పనుల రికార్డులను ప్రతి నెల 5వ తేదీలోగా క్యాప్చర్ చేయవలెనని, 7 రిజిస్టర్స్ అప్డేట్ చేయవలెనని, ప్రతి నెల ఉపాధి హామీ పనుల వివరాల రికార్డులను అధికారులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ అధికారి మహేశ్వర్ రెడ్డి ఏపీవో మీనా కుమారి, ఈసీ సతీష్, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో వృద్ధురాలికి గాయాలు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆమినిగుంట గ్రామపంచాయతీ బూరగపల్లికి చెందిన మునివెంకటమ్మ (75) వారపు సంతకు వెళ్ళి తిరిగి తన గ్రామానికి నడుచుకుంటూ వెళ్తున్న వృద్ధురాలిని కొటాక్ మహేంద్ర బ్యాంకు సమీపంలో పుంగనూరు వైపు నుండి తిరుపతి వైపు వెళ్తున్న పల్సర్ బండి ఢీ కొనడంతో వృద్ధురాలు మునివెంకటమ్మ కుడికాలు విరిగింది. చుట్టుపక్కల వాళ్ళు అతడిని పట్టుకోవడానికి ప్రయత్నించగా తప్పించుకొని పారిపోయాడు.

# 80 మంది వ్యాపారుల ఐకమత్యం... రూ.23 కోట్ల వ్యాపారం

## -ఏడాదిన్నర కాలంలో వ్యాపారుల నిరంతర కృషి

## - 14 మంది మహిళలకు ఘన సన్మానం



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** 80 మంది వ్యాపారుల నిరంతర కృషి ఏడాదిన్నర కాలంలో వారి ఐకమత్యంతో 23 కోట్ల రూపాయల బిజినెస్ జరగడం ఎంతో అభినందనీయమని మేయర్ డాక్టర్ శిరీష అన్నారు. స్థానిక వివాహ భోజనం హొటల్ అండ్ రెస్టారెంట్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం బి ఎన్ ఐ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేయర్ డాక్టర్ శిరీష హాజరై మాట్లాడారు. నగరంలోని 80 మంది ప్రధాన వ్యాపారస్తులతో ఏర్పాటు అయిన బి.ఎన్.ఐ సంఘం ఏడాదిన్నర కాలంలో అందరూ కలిసిమెలిసి వారి వారి వ్యాపారాల్లో రూ. 23 కోట్లు కు పైగా వ్యాపారాలు జరగడం ఆనందంగా ఉందన్నారు. మరింత ఐక్యతతో మరిన్ని కోట్లు బిజినెస్ చేసుకొని నగర ప్రజలకు మరింత సేవలు అందజేయాలని తెలిపారు. సంఘంలోని 80 మందిలో 14 మంది మహిళల కృషి ఎంతో అభినందనీయమన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా వారిని సన్మానించడం సంతోషంగా ఉందని ఆమె చెప్పారు. అనంతరం బి ఎన్ ఐ సంఘం అధ్యక్షులు శ్రావణ కృష్ణారెడ్డి ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం పండిటి సెక్రటరీ డాక్టర్ నాగేంద్ర కుమార్ కామిశెట్టి లీడ్ విజిటర్ హొస్ట్ మణికంఠ రెడ్డి తదితర సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ సంఘం ఏర్పాటు నుంచి ప్రతివారం సమావేశాలు నిర్వహిస్తూ వ్యాపారంలో వారి వారి అభివృద్ధిని గురించి చర్చించుకోవడం జరుగుతుందన్నారు. మా సంఘంలో 14 మహిళలు ఉండడం వారిని సంఘం తరపున మహిళా దినోత్సవం రోజున సన్మానించుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. అనంతరం చాంబర్స్ ఆఫ్ కామర్స్ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ బాలాజీ, జువెలర్స్ సంఘం రాష్ట్ర నేత ఆర్.వి సత్యనారాయణ మాట్లాడుతూ అతికొద్ది కాలంలోనే వ్యాపారులు వారి వారి వ్యాపార అభివృద్ధిలో ముందుకు వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. మరింత ఐక్యతతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 14 మంది మహిళలను వ్యాపారుల ఐక్యతకు మరింత కృషిచేసిన సత్యనారాయణ సతీమణి ఆర్ వి గీతాశ్రీ లను మేయర్ డాక్టర్ శిరీష సంఘం నేతలు సభ్యులు ప్రతినిధులు శాలువా పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు వ్యాపారస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అదుపుతప్పి చెట్టును ఢీకొన్న కారు...ఒకరి మృతి



**ఎస్ఆర్‌పురం, మేజర్ న్యూస్:** కారు అదుపు తప్పి చెట్టును ఢీకొన డంతో యువతి మృతి చెందిన సంఘటన ఎస్ ఆర్ పురం మండలంలో జరిగింది వివరాలు ఇలా ధన్య అనే అమ్మాయి చిత్తూరు వెంకటేశ్వర ఫార్మసీ కళాశాలలో బీఫార్మసీ సెకండ్ ఇయర్ చదువుతున్నది మంగళవారం పుత్తూరులో కళాశాలలో బీఫార్మసీ సెకండ్ ఇయర్ పరీక్ష రాసి తిరిగి చిత్తూరుకు ఓ యువకుడుతో కారులో వస్తుండగా ఎస్ఆర్ పురం మండలం సి కె పురం వద్ద కారు అదుపు తప్పి చెట్టును ఢీకొనడంతో ధన్య అక్కడికక్కడే మృతి చెందింది. యువకుడుకి తీవ్ర గాయాలు అయింది ఆ యువకుడు చిత్తూరు జాయింట్ కలెక్టర్ ఆఫీసులో అటెండర్‌గా పని చేస్తున్నా డని సమాచారం. ప్రమాదంలో గాయపడ్డ త్రిశూను 108 వాహ నంలో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు.మృతి చెందిన ధన్యాను కూడా పోస్ట్ మార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుప త్రికి తరలించారు.

## విద్యార్థులకు దంతాలపై అవగాహన



**కుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తిండ్లు ప్రభుత్వ పాఠ శాలలోని కుప్పం కెసి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఛైర్మన్ డా. మంజునాథ్ అధ్వ ర్యంలో విద్యార్థులకు దంత సంరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డా. భవ్య మాట్లాడుతూ విద్యా ర్థులు రోజూ క్రమం తప్పక పళ్లు శుభ్రం చేయాలన్నారు. దంతాలు ఆరోగ్యంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థు లకు ఉచితంగా పేస్టు, బ్రష్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీజేపీ ఏపీ చీఫ్ పురందేశ్వరిని కలిసిన తులసీనాథ్

**చిత్తూరు, మేజర్‌న్యూస్:** భారతీయజనతా పార్టీ ఏపీ రాష్ట్ర అధ్యక్షు రాలు పురందేశ్వరిని చిత్తూరు జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి తుల సీనాథ్ మంగళవారం విజయవాడ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కలిశారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో బిజెపి కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు మరో మరో అవకాశం ఇవ్వాలని తులసీ నాథ్ పురందేశ్వరికి విజ్ఞప్తి చేశారు.



గతంలో రెండు సార్లు కుప్పం బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన తనకు మరో అవకాశం ఇవ్వాలని కోరగా అందుకు సానుకూలంగా స్పందిం చినట్లు తులసి నాథ్ తెలిపారు.

## జయహో బిసి సభకు హాజరైన తిరుపతి బీసీ రాష్ట్ర నేతలు



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్రస్థాయి జైహో బీసీ డిక్లరేషన్ సభ గుం టూరులోని నాగార్జున యూని వర్సిటీ ఎదురుగా స్థలమునందు భారీ ఎత్తున బీసీ సోదరులు హాజరై సభ ప్రాంగణం అంతా జయహో బీసీ నినాదాలతో మార్మోగింది. ఈ రాష్ట్రస్థాయి జయహో బిసి సభకి తిరుపతి నుంచి బీసీ నాయకులు తెలుగుదేశం పార్టీ యాదవ రాష్ట్ర సాధికార కమిటీ కో కన్వీనర్ సత్తు మధుసూదన్ యాదవ్ గాండ్ల సాధికారత రాష్ట్ర సభ్యులు జగన్నాథం, తెలుగుదేశం పార్టీ తిరుపతి నగర బీసీల అధ్యక్షులు విశ్వనాధయ్య రజిక సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు శంకర్ రజక తిరుపతి పార్లమెంట్ కన్వీనర్ అశోక్ పాల్గొన్నారు.

## 5జి కమ్యూనికేషన్ టెక్నాలజీ పై వర్క్షాపు



**గంగవరం, మేజర్‌న్యూస్:** మం డల పరిధిలోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో ఈసి ఇ విభాగపు ఆధ్వర్యంలో 5జి కమ్యూనికేషన్ టెక్నాలజీ అనే అంశంపై ఐదు రోజులు వర్క్‌షాప్‌ని నిర్వహించినట్లు కళాశాల కరస్పాం డెంట్ ఎం రవీంద్రబాబు తెలిపారు. ఈ వర్కు షాపులో ఈసిఇ విభాగపు విద్యార్థులు 200 మంది పాల్గొంటున్నారు.వీరికి 5జి టెక్నాలజీ పై వివిధ అంశాలను రిసోర్స్ పర్సన్ గా చెన్నైకి చెందిన డిఎడిబి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, నుండి ఇచ్చేసారని మీరు ఐదు రోజులపాటు విద్యార్థులకు అవ కాశాలు కల్పిస్తారని రవీంద్రబాబు పేర్కొన్నారు. డిఎడిబి జర్మన్ అకాడమీ ఆఫ్ డిజిటల్ ఎడ్యుకేషన్ చెన్నై కి చెందిన మిస్ టీవీ శరణ్య ఈ కార్య క్రమంలో పాల్గొని విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసి వారికి అవగాహన కల్పిస్తారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ ఎమ్ ఆర్ సునీల్, ప్రిన్సిపాల్ లక్ష్మీ కాంత్ రెడ్డి, ఈసీఈ విభాగపు అధిపతి రామమూర్తి, హెచ్ఓడిలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ఎన్సైక్లోపీడియా బుక్స్ వితరణ



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌడేపల్లి పాఠ శాలకు జపాన్ దేశం నుండి ఎన్సైక్లోపీడి యా లైబ్రరీ బుక్స్ ను చౌడేపల్లికి చెందిన మాజీ సైనికొద్యోగి పాఠశాల మాజీ విద్యార్థి చంద్రగిరి సిద్ధులు తాను చదివిన పాఠశాలకు సహాయం అందించాలని మంచి ఉద్దేశంతో పాఠశాలకు జపాన్ నుండి బుక్స్‌ను తన కుమారుడి ద్వారా తెప్పించి ఇచ్చారన్నారు. ప్రధానో పాధ్యాయులు నాగరాజ రెడ్డి మాట్లాడుతూ ఈ బుక్స్ వల్ల విద్యార్థులు సర్వతో ముఖాభివృద్ధి సాధించడానికి వీలవుతుందని కొనియాడారు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం సిద్ధులుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ ఇంచార్జ్ మునిరత్నం ఉపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి రామకృష్ణ మురళి ఈశ్వర్ సుధాకర్ పాల్గొన్నారు.

# ఎస్వీ జూలో అనారోగ్యంతో ఆడ సింహం మృతి

## - క్యూరేటర్ సి.సెల్వం వెల్లడి



**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ వెంకటేశ్వర జంతు ప్రదర్శనశాల నందు 7 సంవత్సరాల వయసు గల ఆడ సింహం సోమవారం మధ్యాహ్నం 12 గంటల 45 నిమిషాలకు అనారోగ్యంతో మృతి చెందినట్లు జూ క్యూరేటర్ సి.సెల్వం వెల్లడించారు. ఈ సింహం 2017 వ సంవత్సరం ఇదే జూ పార్క్ నందు జన్మించడం జరిగిందన్నారు.ఈ సింహం గత సంవత్సర కాలంగా తన శరీరంలోని పెల్విక్ ప్రాంతంలో ట్యూమర్ తో బాధపడుతున్నదని తెలిపారు.ఈ సింహానికి హెల్త్ అడ్వైజరీ కమిటీ సభ్యులు అలాగే జూ డాక్టర్స్ చేత చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. 15 రోజుల క్రితం సింహం తోకకు గాయం అవడం వల్ల చికిత్స అందిస్తున్నామన్నారు. ఈ సింహం తరచూ తన తోకను కొరకడంతో రక్తస్రావం ఎక్కువ కావడం వల్ల అనుభవజ్ఞులైన ఎస్వి వెటర్నరీ యూనివర్సిటీ డాక్టర్లు డా:నవీన్,డాక్టర్ భారతిల సూచనల మేరకు టెయిల్ ఆంపుటేషన్ సర్జరీ చేయడం జరిగిందన్నారు. అయితే ఆ సింహం గత నాలుగు రోజులుగా మంచి నీరు, ఆహారం తీసుకోవడం లేదన్నారు. ఎస్వి వెటర్నరీ యూనివర్సిటీలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం ఈ సింహం డిహైడ్రేషన్, సెప్టీసిమియాతో చనిపోయినట్లు డాక్టర్లు ప్రాథమికంగా నిర్ధారించారని క్యూరేటర్ సెల్వం వివరించారు.

# వెంకయ్య నాయుడుకు ఘన సన్మానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మాజీ ఉపరాష్ట్రపతి, పద్మ విభూషణ్ ముప్పవరపు వెంకయ్య నాయుడును అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్సిక్ మహా సంఘం (ఏబిఆర్ఎస్ యం) ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషణ్ అవార్డు అందుకున్నారు. ఈ మేరకు మంగళవారం తిరుపతిలోని శ్రీపద్మావతి అతిథి గృహంకు చేరుకున్న వెంకయ్య నాయుడును ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన జాతీయ విద్యా విధానం గురించి అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్సిక్ మహా సంఘం ముద్రించిన పుస్తకాలను వెంకయ్య నాయుడుకు అందజేశారు. తిరుపతిలో వివిధ ఉన్నత విద్యాసంస్థలలో ఏబిఆర్ఎస్ఎం కార్యకలాపాలను వివరించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ తిరుపతి ఆధ్యాత్మిక నగరమే కాకుండా సుమారు పది లక్షల మంది వివిధ విద్యాసంస్థలలో విద్యను అభ్యసిస్తున్నారన్నారు. 10 రాష్ట్ర, కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, ఇతర ఉన్నత విద్యాసంస్థలు కలిగి ఉండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఒక గొప్ప విద్యా కేంద్రంగా విరాజిల్లుతోండడం సంతోషించదగ్గ విషయమన్నారు. రాబోయే రోజులలో తిరుపతి దేశంలోనే ఒక గొప్ప విద్యా కేంద్రంగానూ అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏబిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వైవి రామిరెడ్డి, కోశాధికారి ప్రొఫెసర్ ఎం రాజశేఖర్, టీటీడీ విద్యాసంస్థల కన్వీనర్ డా.ఎం పద్మావతమ్మ, ప్రతినిధులు డాక్టర్ రమేష్, డాక్టర్ మంజునాథ్, డాక్టర్ రంజని, డాక్టర్ ఆదిశేషు, లోకేష్, గోవిందయ్య, వీరనారాయణరెడ్డి, నూతలపాటి మహేంద్ర పాల్గొన్నారు.



# స్వర్ణరథంపై కాంతులీనిన కళ్యాణ శ్రీనివాసుడు

## - పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు
## - కర్పూర నిరాజనాలు సమర్పించిన భక్తజనం



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. తిరుమల శ్రీవారి ప్రతిరూపంగా వెలిసిన కళ్యాణ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరాజనాలు తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల తరహాలో కళ్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలను టిటిడి నిర్వహిస్తున్నది. అందులో భాగంగా మంగళవారం సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు స్వర్ణరథోత్సవం కన్నులపండువుగా జరిగింది. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ధగధగ మెరిసిపోతున్న స్వర్ణరథాన్ని అధిరోహించి భక్తులను అనుగ్రహించారు. స్వర్ణ రథంపై కొలువైన కళ్యాణ వెంకన్న శ్రీనివాస మంగాపురం మాడవీధుల్లో ఊరేగారు. భక్తులు కర్పూర నీరాజనాలు సమర్పిస్తూ, చిల్లర చక్కెర బెల్లం మిరియాలు రథంపై విసిరి మొక్కులు చెల్లించుకున్నారు. వాహనసేవ ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఉత్సవం కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. స్వర్ణరథోత్సవాన్ని దర్శించడంవల్ల– లక్ష్మీదేవి కరుణతో బంగారు, మణులు, సంపదలు, భోగభాగ్యాలూబీ భూదేవి కరుణతో, సమస్తధాన్యాలూ, శ్రీవారికరుణతో సర్వశుభాలూ, సుఖాలూ చేకూరుతాయని భక్తుల విశ్వాసం. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, విజివో బాలి రెడ్డి ఏఈవో గోపీనాథ్, సూపరింటెండెంట్లు వెంకట స్వామి, చెంగల్రాయులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి , భక్తులు పాల్గొన్నారు.

# శంకరాచార్యులు చూపిన అద్వైత మార్గాన్ని అనుసరించి ముందుకు సాగాలి

**- శ్రీకంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి**
**- శ్రీశంకరాచార్య భాష్యమండపానికి భూమి పూజ**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీశంకరాచార్యులు చూపిన అద్వైత మార్గాన్ని అనుసరించి ముందుకు సాగాలని శ్రీకంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి అన్నారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో శ్రీశంకరాచార్య భాష్య మండపం నిర్మాణానికి భూమి పూజ చేపట్టారు. మంగళవారం విశ్వవిద్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి శ్రీకంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించి భాష్యమండపానికి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ శాస్త్ర పరిరక్షణలో జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ప్రథమ స్థానంలో ఉందన్నారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ద్వారా సంస్కృత భాషను, సంస్కృత శాస్త్రాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అని చెప్పారు. ప్రత్యేకించి ప్రతి ఒక్కరు కూడా శాస్త్ర పరిరక్షణకు, శాస్త్ర అభివృద్ధికి కృషి చేయాలని వివరించారు. అందరూ శ్రీశంకరాచార్యులు చూపిన అద్వైత మార్గాన్ని అనుసరించి ముందుకు సాగాలని సూచించారు. శ్రీశంకరాచార్యుల సాహిత్యంపైన వివిధ జాతీయ సదస్సులు, కార్యశాలలను నిర్వహించి తద్వారా శంకరాచార్య అద్వైతతత్వాన్ని అందరికీ అందించాలన్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం కులపతులు ప్రొ.జిఎస్ఆర్ కృష్ణమూర్తి, స్వామి ఆశీర్వాదం తీసుకుని విశ్వవిద్యాలయం సాధుపుంగవుల పాదస్పర్శతో అత్యంత పవిత్రంగా ముందుకు సాగుతుందన్నారు. భారతీయ సనాతన ధర్మాన్ని, సంస్కృతి, సంప్రదాయాలనుసరించి శాస్త్ర అధ్యయనరకు పనిచేస్తుందని తెలిపారు. స్వామి వారి సూచనలు స్వీకరించి విశ్వవిద్యాలయం మరింత అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం అకాడమిక్ డీన్ ప్రొఫెసర్ టివి రాఘవాచార్యులు, పరమాచార్య శాస్త్ర పరిరక్షణ కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ కె.గణపతి భట్, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్జే రమాశ్రీ, అధ్యాపకులు ఆచారాలు విద్యార్థులు పాల్గొన్నారు.



# శ్రీకాళహస్తీశ్వరుడు సేవలో సరూప నంద స్వామి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి శారదాపీఠం శ్రీ స్వరూపానంద సరస్వతి స్వామీజీ విచ్చేశారు. వారిని ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. శ్రీ మేధా గురుదక్షిణామూర్తి స్వామి సన్నిధానం వద్ద శ్రీ స్వరూపానంద స్వామి వారిని శేష వస్త్రం సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి తీర్థప్రసాదాలను చిత్రపటాలని అందజేశారు.



# పట్టణంలో రూ.5.95 కోట్లతో పలు అభివృద్ధి పనులు: మంత్రి పెద్దిరెడ్డి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం చుడా పరిధిలో చిత్తూరు పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం చిత్తూరు పట్టణంలో రూ.5.95 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి భూమిపూజ చేశారు .ఈ సందర్భంగా మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ చుడా పరిధిలో చిత్తూరు పట్టణంలోని సంతపేట వద్ద రూ.30 లక్షలతో చిన్న పిల్లల పార్కుకు, కోడిగుంట ఎంఐజిలేలో రూ.5.65 కోట్లతో జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ ఫేజ్ పనులకు మంత్రి భూమి పూజ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తూరు పట్టణంలో ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని, పార్క్ నిర్మాణం పూర్తి అయినట్లైతే చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ఆహ్లాదకర వాతావరణంలో గడపడానికి అవకా శం ఉంటుందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపా రు. రాష్ట్ర ప్రభుత్వం మధ్య తరగతి ప్రజల కోసం టౌన్ షిప్‌ల ఏర్పా టు చేయడం జరుగుతున్నదని, భవిష్యత్‌లో మరిన్ని టౌన్‌షిప్‌లకు లేఅవుట్‌లు ఏర్పాటు చేస్తారన్నారు. పేదల కోసం పని చేస్తున్న సీఎం వైఎస్. జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలుఅందించడమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. చుడా చైర్మన్ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ చుడా పరిధిలో జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ ఫేజ్ 1 లో భాగంగా చిత్తూరు పట్టణంలో ఇంటి స్థలాలు అందిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా చుడా పరిధిలో గల కోడిగుంట ప్రాంతం లో 35 ఎకరాలు సేకరించి అందులో ఉపయుక్తంగా ఉన్న 9 ఎకరాలలో 85 ఫ్లాట్‌లు ఏర్పాటు చేసి పంచుతారన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు ఎంపి ఎన్.రెడ్డెప్ప, నగర మేయర్ అముద, డిప్యూటీ మేయర్ లు రాజేష్ కుమార్ రెడ్డి, చంద్రశేఖర్, ఏపీఎస్ఆర్టి సి మాజీ వైస్ చైర్మన్ విజయా నంద రెడ్డి,చుడా వైస్ చైర్మన్ విశ్వనాథ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



జగనన్న స్మార్ట్ టౌన్ షిప్‌ను ప్రారంభిస్తున్న మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి

జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి
వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా
తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా
అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు
( బ్రాంచ్ మేనేజర్)
ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ
(రీజనల్ మేనేజర్)
ఫోన్ నెంబర్ : 6301107116

## వేసవిలో భక్తులకు ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు

**తిరుమల మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి దర్శనార్థం వేసవిలో విచ్చేసే లక్షలాదిమంది భక్తులకు ఎలాంటి అసౌకర్యాం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి అధికా రులను ఆదేశించారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో మంగళవారం సాయంత్రం జూలై వరకు కొనసాగనున్న వేసవి సెలవుల యాత్రికుల రద్దీకి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఈవో సమీక్షించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, మొదటి ఘాట్ రోడ్డులోని అక్కగార్ల గుడి, శ్రీవారి సేవా సదన్, తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో చలువ పెయింట్ వేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వేసవిలో యాత్రి కులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. యాత్రికుల అవసరాలను తీర్చడానికి తగినంత లడ్డూల బఫర్ స్టాక్‌ను ఉంచాలని ఆలయ అధికారులకు సూచించారు. యాత్రికుల కోసం ఒఆర్ఎస్ ప్యాకెట్లలను తగినంత నిల్వ ఉంచాలని వైద్య అధికారులను ఆదేశించారు. రాబోవు వేసవిలో తిరుమలలోని అన్ని ప్రాంతాలలో భక్తులకు అవసరమైన నీటి సరఫరాచేసేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

## అట్టహాసంగా స్పోర్ట్స్ ఫెడరేషన్ మీట్



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** మ్యాజిక్‌బస్ ఇండియా ఫౌండేషన్ అద్వర్యంలో మాండెలెజ్ సహకారంతో గోవర్ధనపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్పోర్ట్స్ ఫెడరేషన్ మీట్ అట్టహాసంగా జరిగింది. ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు రవీంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ క్రీడలు, వ్యాయామంతో ఆరోగ్యంకు ఉన్న సంబంధం తెలిపారు. క్రీడల్లో రాణించడంవలన ఆలోచన విధానం, సృజనాత్మాకత, ఆత్మ స్థైర్యం,మానసిక వికాసం కలుగుతుందని,తద్వారా కొన్ని సందరబ్భాల్లో స్వతహాగా,గెలుపే ముఖ్యంగా భావించి అద్భుతమైన ఆలోచనలకు అద్దం పడుతుంది అన్నారు. గెలుపు ఓటములను సమానంగా తీసుకుని, అభివృద్ధిపై ద్రుష్టి కేంద్రకరించాలని అన్నారు. ఈ సందర్భంగా అతిధులను మ్యాజిక్ బస్ సంస్థ ప్రతినిధులు ఘనంగా సత్కారించారు. మ్యాజిక్ బస్-మాండలెజ్ సంస్థ ప్రతినిధుల కృషిని ప్రసంశించారు. పీడీ ముద్దుకృష్ణ,జిల్లా ఫిజికల్ డైరెక్టర్ సంఘం ఉపాధ్యక్షులు బి.కుమార్, సురేంద్ర,ఎంఈఒ గున్నయ్య, పాఠశాల అభివృద్ధి ప్రతినిధి గుత్తి త్యాగరాజు,మ్యాజిక్‌బస్ క్లస్టర్ మేనేజర్ పి. ఆనంద్, మ్యాజిక్‌బస్ కార్యక్రమం కోఆర్డినేటర్ డి.సుమంత్, కోచ్‌లు మురళీ కృష్ణ, శ్రీకాంత్, సందీప్, లత, హరికృష్ణ, సతీష్, కిరణ్, రాంబాబు, గోల్‌కీపర్లు, 26 పాఠశాలకు సంబందించిన ప్రధాన ఉపాధ్యాయులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశంలో స్త్రీల పట్ల ఉన్న గౌరవం ప్రపంచానికే గర్వకారణం



**కుప్పం, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని రెండు రోజులు ముందుగానే కుప్పం మున్సిపాలిటీ జరుపుకోవడం జరిగింది. మహా శివరాత్రి పండుగ రోజు సెలవు ఉండడంతో బుదవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ఐసిడిఎస్, సిడిపిఓ అరుణశ్రీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు, మరియు సూపర్వైజర్లు, ఐసిడిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన చిత్తూరు జిల్లా పార్లమెంటు సభ్యులు ఎన్ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్, కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన భారతదేశంలో స్త్రీల పట్ల ఉన్న గౌరవం ప్రపంచానికే గర్వకారణం అని వక్తులు తెలియజేశారు స్త్రీ లేనిదే సృష్టియే లేదు అని అంతర్జాతీయ మహిళా దినోత్సవం గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు మోహన్ రామ్, రాజ్ కుమార్, సయ్యద్ అలీ, అరవింద్, నాగరాజు, విజయ్, రంగన్న, జగన్ కో ఆప్షన్ సర్దార్ భాషా, ఆంజనేయ స్వామి గుడి చైర్మన్ కుమరేషన్, ఐసిడిఎస్ ప్రాజెక్టు ఉద్యోగులు, సాహి గార్మెంట్ ఉద్యోగి దేవేంద్ర పాల్గొన్నారు.

## చౌడేపల్లి ఆర్టీసీ బస్టాండు ను వాడుకలోకి తీసుకువచ్చి, మౌలిక వసతులు కల్పించాలి



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** చౌడేపల్లి పలమనేరు మార్గంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు జనార్ధన్ డిమాండ్ చేశారు మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ పట్టణం నుంచి వందలాదిగా ప్రయాణికులు ఇతర ప్రాంతాలకు వెళు తుంటారని అయితే సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు ఆర్టీసీ బస్సులన్నింటినీ ప్రస్తుతం పలమనేరు బస్సులు ఆగుతున్న ప్రాంతానికి మళ్ళించాలని శిథిలావస్థలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ను మరమ్మత్తులు చేయించాలన్నారు ముఖ్యంగా మహిళలు వృద్ధుల కోసం మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి బస్టాండ్ వినియోగంలోకి తీసుకు రాకపోతే కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు ఈ సమావేశంలో పలువురు సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 24 గంటల విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టండి

**- ట్రాన్స్కో అధికారులకు ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ సుబ్బరాజు ఆదేశం**



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని 24 గంటల పాటు విద్యుత్ ను సరఫరా చేసేందుకు ఇప్పటి నుంచి చర్యలు చేపట్టాలని ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ సుబ్బరాజు తెలిపారు. సాధారణ తనిఖీల్లో భాగంగా చిత్తూరు నగరంలోని తోటపాళ్యం సబ్ డివిజన్ ఏపీ ట్రాన్స్కో కార్యాలయాన్ని ఆయన మంగళవారం తనిఖీ చేశారు. అనంతరం పలు అంశాలపై అధికారులతో సమీక్షించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ ను సరఫరా చేయాలన్నారు. వేసవి దృష్ట్యా ఎక్కడ ఎలాంటి అనివార్య సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఎప్పటికప్పుడు ట్రాన్స్ఫార్మర్లు తనిఖీ చేస్తూ ఉండాలని, అర్బన్ ప్రాంతాలలో 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని రైతుల విద్యుత్ కనెక్షన్లకు ఎలాంటి అవాంతరాలు లేకుండా చూడాలన్నారు. వీటితో పాటు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కస్టమర్ చార్జీల బకాయిల వసూళ్లు, వర్క్ ఆర్డర్లను పూర్తి చేయడం, అదనపు లోడ్లు మంజూరు, విద్యుత్ చౌర్యం అరికట్టడం తదితర అంశాలపై సైతం ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. లేనిపక్షంలో శాఖపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కాగా ఈ సమావేశంలో ఈఈలు పద్మనాభపిళ్ళై, హరి, చిత్తూరు అర్బన్ డిఈ శేషాద్రిరెడ్డి ఇతర డివిజన్ల డిఈలు, ఏడీలు, ఏఈలు, సబ్ ఆర్గనైజర్లు తదితరులు పాల్గొన్నారు.





## ఎన్నికలకు మేము సిద్ధం

**- వైకాపా రాష్ట్రకార్యదర్శి పెద్దిరెడ్డి**

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ఏ కొత్తకోట దుర్గసముద్రం చారాల శెట్టిపేట పందిళ్ళపల్లి ఆమినిగుంట గ్రామపంచాయతీలో మేము సిద్ధం ఎన్నికలకు మా బూత్ సిద్ధం అనే కార్యక్రమాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రకార్యదర్శి పెద్దిరెడ్డి ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి మాట్లాడుతూ మనం నేటి నుండి ప్రతి గడపకు తిరుగుతూ మన ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఓటరుకు తెలియజేస్తూ మనం ఎందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలో ఒక అవకాశం ఇచ్చినందుకు జగనన్న ఇన్ని సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టాడో, మరి ఇంకో అవకాశం ఇస్తే ఇకెన్ని పథకాలు అమలు చేస్తాడో అని ఆలోచించాలని, గతంలో 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ఏవైనా సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టాడా అని ఆలోచించండి. అందుకోసరమే మనం సిద్ధమవుదాం, మనం మన వైయస్సార్ పార్టి కోసం ప్రతిరోజు పనిచేద్దాం అని పెద్దిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వ్యక్తిగత కార్యదర్శి మునితుకారాం, వై.కా.పా మండల అధ్యక్షులు కూరపర్తి అంజిబాబు, సచివాలయాల కన్వీనర్ రుక్మిణమ్మ, జడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు, యం.పి.పి గాజుల రామ్మూర్తి,వైస్.యం.పి.పి లు సుధాకర్ రెడ్డి, నరసింహాయాదవ్, సర్పంచ్ విజయకుమారి,సింగిల్ విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, బి.సి సెల్ కన్వీనర్ వెంకట్రమణ(చిన్నబ్బ), యస్సి సెల్ మండలాధ్యక్షులు వరదన గోవిందయ్య, మార్కెట్ కమిటి మెంబర్ సుబ్రమణ్యం నాయకులు రవికుమార్, పెద్దన్న, సురేంద్రబాబు, వార్డు మెంబర్ మురళీప్రసాద్, ప్రమోద్, వలంటీర్లు, గృహసారధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువతను ఆకట్టుకున్న ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ మేధ చిరంజీవి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్లో జరిగిన సక్సెస్ అన్లిమిటెడ్ మోటివేషనల్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దెల గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి వచ్చిన యువతతో ఎమ్మెల్యే కుమార్తె బియ్యపు పవిత్రరెడ్డి శ్రీకాళహస్తి అభివృద్ధికి యువత సూచనలు ముఖ్యమని వారందరి దగ్గర సలహాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మేధా చిరంజీవి మాట్లాడుతూ యువతకు విజయం సాధించడంలో మెలుకువలు నేర్పారు, విజయం సాధించడానికి యువతలో ఉండాల్సిన పట్టుదల ధైర్యం తెలివితేటలు సమయస్ఫూర్తిని పెంపొందించుకోవడం ద్వారా జరుగుతుందన్నారు. దీనికోసం నిత్యం యువత ప్రతి ఒక్క విషయంలో పాజిటివ్ గా ఉంటూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు,గుమ్మడి బాలకృష్ణయ్య, లోకేష్ యాదవ్, పగడాల రాజు, ఉన్నం వాసు నాయుడు, సిరాజ్ భాషా, కునాటి రమణయ్య యాదవ్, ఎంపీపీ హరి ప్రసాద్ రెడ్డి, కోవి చంద్రయ్య నాయుడు, చింతామణి పాండు, ఫజల్, బాలిరెడ్డి, శ్రీను, చుక్కల కిరణ్, గంగాధర్, నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ వాటి నాయకులు, శ్రీకాళహస్తి యువకులు పాల్గొన్నారు.



## తుంబురు తీర్థ ముక్కోటిపై ఈవో సమీక్ష

**తిరుమల మేజర్ న్యూస్:** ఈనెల 25వ తేదీన తిరుమలలో జరుగనున్న తుంబురు తీర్థ ముక్కోటికి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల నుండి విశేషంగా భక్తులు విచ్చేసే అవకాశముందని, ఇందుకోసం విస్తృతంగా ఏర్పాట్లు చేయాలని ఈవో అధికారులను ఆదేశించారు. యాత్రికుల ఆరోగ్య, భద్రతకు సంబంధించి అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. “60 ఏళ్లలోపు వయస్సు ఉన్న యాత్రికులు, శారీరకంగా దృఢంగా ఉన్న యాత్రికులు మాత్రమే ఈ మార్గంలో ట్రెక్కింగ్‌కు అనుమతించనున్నట్లు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. అలాగే, ఊబకాయం, గుండె జబ్బులు, ఉబ్బసం, ఇతర దీర్ఘకాలిక వ్యాధులతో ఉన్న యాత్రికులు వారి ఆరోగ్య భద్రత దృష్ట్యా అనుమతించబడరు” అని చెప్పారు. మార్చి 24 ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు, మళ్లీ మరుసటి రోజైన మార్చి 25న ఉదయం 5 నుండి ఉదయం 11 గంటల వరకు మాత్రమే భక్తులను అనుమతించనున్నట్లు తెలిపారు. తగినంత సంఖ్యలో శ్రీవారి సేవకులను నియమించి ఆహార, నీటి పంపిణీ చేయలన్నారు. మార్గమంతా ట్రెక్కింగ్ చేసే భక్తుల భద్రత కోసం అటవీశాఖ, విజిలెన్స్ సిబ్బందిని నియమించడం, వైద్య బృందాలు, అంబులెన్స్ సేవలను సిద్ధంగా ఉంచడం, ఇతర భద్రతా చర్యలపై కూడా కూలంకషంగా చర్చించారు. తిరుమలలో ఇతర అభివృద్ధి పనుల పురోగతిపై కూడా ఈవో సమీక్షించారు. వేసవి రద్దీని దృష్టిలో ఉంచుకుని విశ్రాంతి గృహాలలో మరమ్మతు పనులు సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్వీబిసి సిఈవో షణ్ముఖ్ కుమార్, సిఇ నాగేశ్వరరావు, ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.

## వేమారెడ్డితో బొజ్జల సుధీర్ రెడ్డి భేటీ

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని నెల్లూరు వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా శ్రీకాళ హస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి కలిశారు.

